Registered No. 1118

విడిపత్రిక అణా.

ఆంధ్రపత్రిక

ANDHRA PATRIKA

Founder
K NAGESWARA RAO

Editor
S SAMBHU PRASAD

Vol. 29 ★ మదరాసు 13-5-42 బుధవారము MADRAS, WEDNESDAY MAY 13, 1942 ★ No. 43

కావలెను

స్టీమర్లకు, డ్రెడ్జర్లకు సరంగులు డ్రైవర్లు, జనరల్ వర్క్షాపులలో యింజనులు, బాయిలర్లు యితర ఘోషిసుల మరమ్మతులకు అనుభవము గల మెకానిక్కులు, ఫిట్టర్లు కావలెను అనుభవము గలిగియున్న మొదటి తరగతివారు మాత్రమే దరఖాస్తు చేసుకొనవలెను. మంచి జీతము యివ్వబడును. దరఖాస్తులు దిగువ సంతకము చేసినవారికి 15-5-42 తేదీలోగా చేరవలెను

(సం) వి. అరుణాచలం,
యెగ్జిక్యూటివు యింజనీర్ పి డబ్లియు. డి
కృష్ణా సెంట్రల్ డివిజన్, బెజవాడ.

—: వి లా స మా ర్పు :—

పి. వి. రాజన్ & కంపెని,
మదరాసు నశ్యం & R. S. సుగంధ ముక్కుపొడి
త యా రు చే యు వా రు
నెం. 10 అరుణాచల రెడ్డివీధి,
అరక్కోణం N. A. Dt.

ఈ విలాసమునకు జాబు వ్రాయుటకు కోరుతున్నాము.

మ న వి

మద్రాసునందలి ప్రస్తుత పరిస్థితులవలన గృహలక్ష్మి పత్రికను అనివార్యముగ తాత్కాలికముగ నిలిపివేయవలసి వచ్చినది. ఇందులకు చందాదారులును పాఠకులును మన్నింపగోరెదము. అవకాశము కలిగిన వెంటనే తగు శీఘ్రమున తిరిగి ప్రారంభింతుము.

మేనేజరు,
గృహలక్ష్మి కార్యాలయము.
మద్రాసు, 1-5-42

"వినికిడి మాటలు విని రు. 20,000 నష్టపడితిని"

వినికిడి మాటలు వినవద్దు

అసత్యపువార్తలు, తప్పుదారిలో పెట్టు పుకారులు — వీటినిగురించి జాగ్రత! — అవి శత్రువులమాటలు. నిన్ను మోసపుచ్చుటకై ఉద్దేశింప బడినవి. జపానువాళ్ల మాటలచే నీ వెంత భయపడితావో, అంత సులువుగా నీ సర్వస్వము పోగొట్టుకుంటావు.

పుకారులు వినకుము
జపాను వెదురాను పట్టై ఇండియా యుద్ధదళమును తయారుచేయుము







మీ చేతిరుమాలను ముడివేసి పీక్ ఫ్రీన్స్ గ్లాక్సో బిస్కట్లను జ్ఞాపకముంచుకొనుడు. మీకు విదితమైన ప్రస్తుత పరిస్థితుల మూలముగా, ఇండియాకు ఈ పేరొందిన ఇంగ్లీషు బిస్కట్లు సరఫరా చేయుటకు వీలు కాకుండియున్నది. కాని విజయము ప్రాప్తించినప్పుడు — గ్లాక్సో బిస్కట్లు తిరిగి దుకాణములలోను, బజార్లలోను దొరకును. అంతదనుక — జ్ఞాపకముంచుకొనుడు—

PEEK FREAN
గ్లాక్సో
BISCUITS

పీక్ ఫ్రీన్ గ్లాక్సో బిస్కట్లు-ఇండియాకు తిరిగివచ్చును.

ఒక చుక్క కలిగించు మహాద్భుతము

"విజయసాదార్" (రిజిస్టరు చేయబడినది) అను మందు ఒక బిందువు వుపయోగించిన నిమిషమే వీర్యవృద్ధిగలుగును. బలహీనమును పోగొట్టును. ఈ గొప్పఔషధమును హిందువులకుగానే అమెరికా డాక్టరు కనిపెట్టిరి జీవితములో సుఖమును పొందగలరు ఒక సీసా రు 2-6-0, తపాలుచార్జీ 0-8-6, ఒకేసారి రెండు సీసాలు కొనువారికి తపాలుచార్జీ ఉచితం.

నోటు-ఈ మందు తప్పక ఫలమిచ్చునని మేము చెప్పగలము, లేనిచో బరీదు వాపసు చెయబడును. 4(2-94)

HIMALAYA AUSHADALYA (A. P M)
Dinanagar. (Pb)

త్రాగి ఆనందింపుడు
టోష్ టీ
ఇండియాలో శ్రేష్ఠమైన టీ
ఎ. టోష్ అండ్ సన్సు,
కలకత్తా అండ్ రంగూన్.



లివరైట్సుకంపెనీ
హెడ్ ఆఫీసు తణుకు పశ్చిమ గోదావరి

తల్లులారా!

దేశముయొక్క భవిష్యదాశలగు మీ బిడ్డల ఆరోగ్యము ముఖ్యముగా మీ గర్భాశయపు ఆరోగ్యముమీదనే ఆధారపడి యున్నదని మరువకుడు. ప్రసిద్ధి కెక్కిన గర్భాశయ టానిక్.

యు టె ర న్
బి. సి. పి. డబ్లియు. బ్రాండు
విబ్రో అశోకా వాడుడు.

మీ బాధలను, సంకటము లన్నిటిని పోగొట్టును. ఇది బాధలకు, ఋతుకాలము యొక్క క్రమభంగములకు, రక్తము కూడుకొనిన దీర్ఘవ్యాధులకు గర్భాశయములందు మంటలకు, స్త్రీల తదితర వ్యాధులకు మిక్కిలి ఉపయోగకారి.

BENGAL CHEMICAL
CALCUTTA . BOMBAY
మద్రాసు ఏజెంట్లు — యన్. జేశాయ్ గౌండర్ & కో., 41 బందర్ వీధి.

హోమియో మెడికల్ హాలు,
రా॥ లంక రామారావు, కానూరగ్రహారం.
కానూరు పోస్టు
శ్రీయుతులైన హోమియో, బయో కెమిక్ మందులు, కిసాలు, గ్లాబ్యూల్సు, కలుపెట్టెలు, పేకుపెట్టెలు, సరవ సెన ఇతరులు దొరకును

'1942 వ సం॥ ప్రపంచ భవిష్యత్తు"
చదివి తీరవలెను.
0-4-0 అణాలు పోస్టుబిళ్లలు ఈ క్రింది అడ్రెస్సుకు బంపిన జనరయబడుదురు.
'విద్వాన్' కే. యం. కరి బసవశాస్త్రి,
పో॥ రాయదుర్గము, డి॥ బళ్లారి.

మహా సూర్యావర్తి
పైత్యరోగాలకు మరచిది
తు॥ 1-కి రు. 5.
ఆర్ష రసాయనశాల, ముక్త్యాల.

మనసార చందిని
శరీరారోగమునకు వజ్రాయుధము. ఎరుపు, నలుపు, పసిమి మొదలగు అంటు శరీరారోగములను స్త్రీల కుసుమవ్యాధులను ఖండించును. సీసా 1-కి రు 1-4-0 పోస్టేజి ప్రత్యేకం అనుపానమునకు చందిని అత్తరు సీసా రు 0-8-0
పి. శి. యం. అండు కంపెని,
ఆయుర్వేదమహాజం పెరిదేపి, నెల్లూరుజిల్లా
నెం. 8.

2 ప్రోగ్రాములు ఒకేమారు చూపబడును
శ్రీదుర్గాకళామందిరము
బెజవాడ.
14-5-42 గురువారం
మొదలు
న్యూ థియేటర్సువారి మహోజ్వల ఫిలింరాజము
పు రా ణ భ క్త
PURAN BHAKTH
మరియు
శ్రీ ప్రభాకర్ డాన్సింగు పార్టీవారి
భ ర త నా ట్య ము లు
BHARATA NATYAM
పార్వతీశంగారు, సుధాకర్, పి. కృష్ణమూర్తి, రమయంతి, కమల వగైరా.

గంటల పంచాంగం

చిత్రభాను సం॥ వైశాఖ బ॥ చతుర్దశి
1942 సం॥ మే 14 గురువారం
సు॥ చతు ఉ 8-11 భ రా 1-38 వర్జ్యం ప 10-5 మొ 11-49 కు.
బ॥ అమావాస్య మే 15 శుక్రవారం
సు॥ అమా॥ 9-35 కృ రా 3-55 వర్జ్యం ప 2-46 మొ 4-31 కు.

ఆంధ్రపత్రిక
1942 సం॥ మే 13-వ తేది
బుధవారము

ప్రభుత్వము - పత్రికలు

పత్రికలపై చర్యగైకొను విషయమున, ముందుగ, పత్రికా సలహా సంఘములతో సంప్రదించు పద్ధతిని ఇకమీదగూడ కొనసాగించుటకు భారతప్రభుత్వమువారు నిశ్చయించుకొనినందుల కభినందింపవలసియున్నది. సాధారణ సమయములయందే, ఈ దేశమున పత్రికానిర్వహణము చాల కష్టసాధ్యముగ నుండెడిది. అందును ఇపుడు యుద్ధ పరిస్థితులలో, డిఫెన్సు నిబంధనల క్రింద, పత్రికా నిర్వహణము మరింత దుస్సాధ్యమైనది. ఆ నిబంధనలను అవిచక్షణగ పూర్తిగ నమలుజరుపు నెడల, వార్తాపత్రికలు ఒక్కరోజైనను ప్రచురింపగల్గుటగాని, ప్రచురించినను, ప్రజలకుగాని, ప్రభుత్వమునకు గాని ఉపయోగకరమగుటగాని అసాధ్యము స్వతంత్రభావముల వెలిబుచ్చగల వార్తాపత్రికలు ప్రజలకెంత అవసరమో, ప్రభుత్వమునకు గూడ అంత యవసరము పత్రికలును, ప్రభుత్వమును పరస్పర సహకారముతో వ్యవహరించినపుడే, ఉభయులకునుగూడ క్షేమకరముగ నుండగలదు. ప్రభుత్వము వారింతవరకును, పత్రికా నిర్వాహకుల సలహాసంఘములతో సంప్రదించుట యం దనుసరించుచున్న పద్ధతి వలన, నీ లక్ష్యము కొంతవరకు సిద్ధించినది. పరిస్థితులు క్లిష్టతరమైన కొలదియు ప్రభుత్వమువారు పత్రికల సహకారము నధికముగ సంపాదించు టవసరము. అటుల గాక, పత్రికలపై చర్యదీసుకొను విషయమున నికమీద నీ సంఘములతో సంప్రదింపులు తగ్గించుకొనునో ఈ సహకారము తగ్గిపోవుటతప్పదు. అధికారవర్గమువారు పత్రికలపై చర్యదీసుకొని అణచివేయవచ్చును. కాని, దానివలన ప్రజలకు అధికారవర్గముపై కొత్తగి అభిమానమేర్పడునని తలంచుట పొరబాటు.

ప్రస్తుత సంప్రదింపులపద్ధతిని విరమింపదలచుటకు ప్రభుత్వమువారు కారణముల దెలుపుచు కొన్ని పత్రికలు, ప్రజలలో అలజడి గల్గించు అసత్యమగు వార్తల ప్రకటించుచున్నవనియు, మిత్రమండలి విజయమును గురించి, సంశయమును వ్యాపింపచేయు విధమున విమర్శల గావించుచున్న వనియు ప్రభుత్వమువారారోపించిరి. అసత్యమగువార్తల ప్రకటించినపుడు అధికారులవసరమగు చర్యల గైకొనవచ్చును. కాని విమర్శల గురించి ప్రభుత్వ సభ్యుని జాబునందలి ఆక్షేపణల చూచిన యెడల, ప్రస్తుత మీ దేశమున రాజ్యాంగసంస్కరణలకొర కాందోళన మునర్చుటయే దుస్సాధ్య మగు సంగ్రామమునుఇంతకంటె విజయవంతముగ సాధించుటకుగాను, భారతీయ నాయకులు గల జాతీయప్రభుత్వమును నియమింపవలెనని గోరుట ప్రజలయందు ప్రభుత్వ శక్తియందును మిత్రమండలి విజయమునందును అవిశ్వాసమును వ్యాపింపజేయుటగ పరిగణింపరాదు. ఈ దేశముకంటె రెండు వత్సరములుగా నెక్కువ ప్రమాదకరమగు పరిస్థితులలో నున్న ఆంగ్లదేశమున నిట్టి ప్రచారము ఆక్షేపణీయముగ పరిగణింపబడుటలేదు. మొన్న ఆంగ్లదేశమున జరిగిన బై-ఎలెక్షనునందు, చర్చిలు ప్రధానియొక్క యుద్ధనిర్వహణవిధానమే మాత్రమును బాగులేదనియు అందుచే మంత్రివర్గమును మార్చవలెననియు ప్రధానసమస్యగ నొనర్చుకొని ఉభయపక్షములును తీవ్రమగు ప్రచారము సాగించిరి. అటులనే ఈ దేశమున గూడ, దేశరక్షణభారమును, భారతీయుల వశపరుపవలెనను ఆందోళనయందు గూడ అశాస్త్రీయ మెద్దియునులేదు. ఈ విషయమున గోరుచున్న మార్పు శత్రులపై నిరోధమును అధిక మొనర్చుట కుద్దేశింపబడినదిగాని, ప్రజలయందు అధైర్యమును వ్యాపింపజేయుట కుద్దేశింపబడినదిగాదు. ప్రభుత్వమువారడిఫెన్సు నిబంధనలను గావించినపుడు, అందలి యధికారములు. యుద్ధనిరోధకచర్యల నివారించుటకు మాత్రమే ఉపయోగింపబడును గాని, రాజకీయాందోళనమును నిరోధించుట కుపయోగింపబడ వనివాగ్దాన మొనర్చియుండిరి. అట్టి సందర్భములలో అధికారులు, పత్రికా సంపాదకుల సలహాసంఘముతో సంప్రదించువద్ధతి, అనుకూలముగ నుండును. ఇదివరకు కంటె గూడ ప్రస్తుత మీవిషయమున అధికారులు చాల మెలకువగ వ్యవహరించుట అవసరము.

జర్మను సంరంభము

హిట్లరు వేసంగియందు సాగింపదలచిన దండయాత్ర యేవైపుననుండి ప్రారంభమగునా యను విషయమును గురించి యుద్ధశాస్త్రజ్ఞు లింతవరకును పలువిధములగు యూహాలప్రకటించుచుండిరి. కర్చి ద్వీపకల్పమునందు ఇపుడు జర్మనుసైన్యములు గన్పరచుచున్న సంరంభమువలన, హిట్లరు ఈసారిగూడ రష్యానే ప్రధాన యుద్ధరంగముగ నొనర్చుకొనదలచినటుల స్పష్టమగుచున్నది కర్చియందును, డానెట్సునదీ ప్రాంతమునను హిట్లరు 20 లక్షల సైన్యమును, అపారమగు ఆయుధవిమానబలములను కేంద్రీకరించినటుల దెలియుచున్నది ఉత్తరమున మాస్కో, లెనిన్‌గ్రాడు ప్రాంతములకుగూడ మరికొంత బలము చేర్చబడెను. కాని, జర్మను లీసారి, మొదట దక్షిణరష్యాను, కాకేసియాప్రాంతమును ఆక్రమించుటకే తమశక్తినంతను ఉపయోగించుచిహ్నాలు కనుపించుచున్నవి. జర్మనులు కర్చిద్వీపకల్పమును వశపరచుకొని, అచట బలమగు విమానబలమును కేంద్రీకరింపగల్గుచో, కాకేసియా ప్రాంతమును చేరగల్గుట సులభము అందుకుగాను జర్మను లిపుడు కర్చిని తిరిగి స్వాధీనపరచుకొనుటకు ప్రయత్నించుచున్నారు. కాకేసియాను ప్రవేశించినపిమ్మట ఉత్తరమున పర్షియా ఈరాక్ దేశములమీదుగను, రెండవ వైపున లిబియామీదుగను సూయజుప్రాంతముపై దాడిసాగించుట శత్రుల యుద్దేశమై యుండును.

జర్మను లీ వ్యూహము నవలంబించెదరని మిత్రమండలి దేశములు చాల నెలలుగ ననుకొనుచున్నదే గాని కొత్తగాదు. దీనిని ప్రతిఘటించుటకు టూమొ మెంకోనేనాని నాయకత్వమున చాల రష్యనుసైన్యములుడానెడ్సునదీప్రాంతమున కేంద్రీకరింపబడియున్నవి. కాకేసియా ప్రాంతమునను ఇరాన్ ఇరాక్ ప్రాంతములయందును లక్షలకొలది బ్రిటిషు సామ్రాజ్యసైన్యములు కేంద్రీకరింపబడి సిద్ధముగ నున్నవి. హిట్లరు ఇంతవరకును సాధించిన విజయములలో చాల భాగము, ఆకస్మిక మగు దొంగదెబ్బలవలన లభించినవి. నేటి కాకేసియా దాడిసందర్భమున ఆకస్మికమెద్దియును లేదు. కనుక నిచటి రష్యను బలములును, ఆంగ్లో అమెరికను బలములను దాటివచ్చుట అంతసులభసాధ్యముగాదు. సంగ్రామముయొక్క భవిష్యత్తు చాలవరకు యుద్ధఫలితముపై నాధారపడియుండును. కనుక ఉభయపక్షములును గూడ పరస్పర విజయకాంక్షతో నిచట భయంకరముగ పోరెదరనుటకు సందియములేదు.

వ్యాఖ్యలు-విమర్శలు

బర్మానుంచి మనదేశం తిరిగివచ్చే భారతీయుల కడగండ్లను కండ్లారా చూస్తూనే వున్నాం. ఆస్తిపాస్తులను, ఆలుబిడ్డలను పోగొట్టుకొని అనేకవేలమంది కష్టబట్టలతోనూ కొనఊపిరితోనూ మాతృదేశం చేరుకున్నారు పిల్లలను కోల్పోయిన తల్లులూ, భార్యల నెడబాసిన భర్తలూ, నిర్ధనులూ, నిర్వాసితులూ నిరాధారులూ .వీరి కథలు వింటుంటే కటికవానినుండె సైతం కరిగి నీరౌతుంది.

* * *

బర్మా కాందిశీకులకుతోడు సింహళ సమస్యకూడా తీవ్రతరమౌతున్నట్లు తోస్తుంది. సింహళ భారతీయ కాంగ్రెసు ప్రతినిధి అయిన శ్రీ ధర్మరాజన్ శెట్టిగారు తెల్పిన విషయాలనుబట్టి సింహళ భారతీయుల విషయంలో సింహళ ప్రభుత్వంవారుగాని, భారత ప్రభుత్వంవారుగాని తగినశ్రద్ధనహించినట్టు కన్పించదు. సింహళం ఇంచుమించు భారతదేశంలో ఒక భాగంగా పరిగణించదగిందైనా, మత, విజ్ఞాన, నాగరికతలను బట్టి కూడా సింహళీయులు భారతీయులకు చాలా సన్నిహితులైనప్పటికీ బర్మాలో వలెనే భారతీయుల యెడ సింహళ ద్వీపవాసులకు కొంత ద్వేషం వ్యాపించి వుంది

* * *

సామాన్య పరిస్థితుల్లో ఒడుదుడుకులే మంత వుండక పోవచ్చుగాని, యుద్ధసమయములో పరదేశవాసులస్థితి ప్రమాదకరమే అనడం నిస్సంశయం బర్మాలో భారతీయులను భవించిన కష్టనష్టాలు ముప్పాతికవంతు బర్మీయుల దౌష్ట్యంవల్లనే కలిగినవట బర్మా ప్రభుత్వంగాని, ఇండియా ప్రభుత్వంగాని దుష్టులగు బర్మనురౌడీల దుండగాల నుంచి భారతీయులను సంరక్షించలేకపోవడం చేతనే మనదేశీయులు ఇంతలేసి కష్టాలపాలు కావలసివచ్చింది

* * *

సింహళ ద్వీపంలోకూడా తిరిగి ఇలాంటి పరిస్థితే తలయెత్తకుండ చూడడం భారత సింహళ ప్రభుత్వాలవారి కర్తవ్యమై వుంది సింహళంనుంచి స్వదేశానికి తిరిగి రాదలచిన భారతీయులకు ప్రభుత్వంవారు సర్వవిధమైన సౌకర్యాలు కలిగించడం మొదటిది. సింహళం డబ్బును భారతదేశపు నాణేములకిందకు మార్చుకునేట్టు ధర్మరాజన్‌గారు చెప్పినట్టు మనవారైన వద్ద ఇంపీరియల్ బ్యాంకు బ్రాంచి నొకదాని నెలకొల్పటం అవసరం

* * *

స్వదేశానికి తిరిగి రాదలచిన వారందరికీ ఉచిత ప్రయాణ సౌకర్యాలు కలగజేయడం ప్రభుత్వంవారి విధాయకం. సింహళంలోనే వుండిపోదలచినవారి ధన, ప్రాణ రక్షణవిషయంలో కూడా సింహళ ప్రభుత్వం, బర్మాలోవలెకాక, తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తుందని మా విశ్వాసం. సింహళంలో వుండే భారతీయ కార్మికులకు వారానికి 2 శేరుల బియ్యానికి బదులు కనీసం 6 శేర్లయినా యిప్పించటం కనీసధర్మం.

* * *

"పత్రికలు ప్రెస్ సలహాదారునియొక్క బహిరంగ ప్రదర్శనాలకు గ్రామొఫోను యంత్రాలుగ పనిచేయవలెననిగానీ, మనరాష్ట్ర కేంద్రప్రభుత్వాల ఆప్రయోజకత్వానికీ, అసమర్థతకూ చిహ్నాలుగా మనవలెననిగానీ ప్రభుత్వంవారి వుద్దేశమా? ఇంతకంటె దుర్భరమైన పరిస్థితి మరొకటి వుండెబోదు" అని పండిత జవహర్ లాల్ నెహ్రూగారు 'ప్రతాప్' పత్రికపైన పంజాబు ప్రభుత్వం వారిడిన ఆంక్షనుగురించి అన్నారు.

* * *

అఖిలభారత పత్రికా సంపాదకుల సలహానుకూడా పంజాబు ప్రభుత్వం త్రోసిరాజనటం జవహర్ పండితుడన్నట్టు భారత పత్రికలనేగాక, భారతప్రజల నందరనూ అవమానపరచడమే. అందుకు సందేహంలేదు 'ప్రతాప్' పత్రికపై పంజాబు ప్రభుత్వం వారు విధించిన మరతులు అమానుషమైనవి. ఆత్మగౌరవం కలవారెవ్వరూ అవమానకరమైన అట్టి మరతులకు లోబడజాలరు ఇంతటనైనా ప్రభుత్వంవారు తమ తప్పునుగుర్తించి ఉత్తరువును ఉపసంహరించుకొంటారని ఆశిస్తున్నాం

* * *

'సింధురాష్ట్ర' శాసన సభ్యుడైన సేత్ సతల్‌దానుగారి హత్య ఎంత క్రూరమో, అంత విషాదకరము. సింధురాష్ట్రంలో ఈ విధంగా దుర్మరణం పాలైన హిందూ శాసన సభ్యులలో సితల్‌దానుగారు రెండోవాడు ఇట్టి హత్యలవలన ప్రభుత్వాన్ని భయపెట్టి నిర్బంధంలో వున్న పేగరోపీర్‌ను విడుదల చేయించడం హత్యకు కారకులైన హర్సు అను లెగవారియొక్క వుద్దేశమైనట్టు తెలుస్తున్నది. "తాము ప్రభుత్వంలో వుండిననూ లేకపోయిననూ, హర్సు లెగవారియొక్క ఈ దౌర్జన్యాన్ని సహించబోమనీ, హర్సును అణచివేయటానికి తమ జీవితం సమర్పించవలసి వచ్చినా అందుకు వెనుదీయ" మనీ సింధు ప్రధాని అల్లాబక్షుగారు నిన్న బహిరంగ సభలో ప్రకటించారు

* * *

మతకలహాలతో సింధురాష్ట్రం ఇదివరకే మాలిన్యమైంది అల్లాబక్షుప్రభుత్వం ఈ దౌర్జన్యాన్ని కొంతవరకు అణచగలిగింది. ఇంతలో మళ్లీ ఈహత్యాకాండ ప్రారంభమవటం నిజంగా దురదృష్టమనాలి పట్టుదలతో అల్లాబక్షుగారు ఈ అత్యాచారాలను అణచివేసి సింధురాష్ట్రంయొక్క అపఖ్యాతిని తుడిచివేస్తారని నమ్ముతున్నాం.

నాయకత్వము వహింప మహాత్ముని సంసిద్ధత

మీరాబెనుగారి పర్యటనములోని పరమార్థము

మహాత్ముని నాయకత్వమునకు ఆంధ్రుల సంతోషము

చిల్లర వైద్యులతో పనిలేదని శ్రీకాళేశ్వరరావుగారి ప్రకటన

(మా ప్రత్యేక విలేఖరి)

బెజవాడ, మే 11 —

సంపూర్ణస్వాతంత్ర్యవిధానమువైన కాంగ్రెసు నాయకత్వము గాంధి మహాత్ముడే వహించుటకు సిద్ధముగా నున్నాడనియు, ఆయన ఆధ్వర్యము వహించవలసిన పరిస్థితులు దేశమునందేర్పడెనని మహాత్ముడు తలంచినట్లు రూఢిగా తెలియుచున్నది

నిన్న మీరాబెన్ గారు (గాంధిగారి శిష్యురాలు) బెజవాడవచ్చి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుపంతులు గారితో రెండుగంటలసేపు మాట్లాడిరి. మీరాబెనుగారు ఈ దిన ముదయము ఒరిస్సారాష్ట్రము సంచారముచేయుటకు పోయిరి గాంధిగారు నాయకత్వము వహించుటకు పూర్వం దేశము నందున్న అన్నిప్రాంతముల పరిస్థితులు తెలుసుకోగోరుచున్నారట. అందుకని ఆయనయొక్క ఆనుయాయులను దేశము నాలుగువైపులకు పంపుచున్నారు. గాంధిగారు స్వయముగా బొంబాయి పోవుచున్నారు. మీరాబెనుగారు నిన్నరాత్రి శ్రీ బులుసు సాంబమూర్తిగారితోకూడా 2 గం. సేపు సంప్రదించిరి.

ఈక్లిష్టపరిస్థితులందు గాంధిగారు నాయకత్వము వహించుచున్నందులకు బెజవాడ పట్టణ కాంగ్రెసుప్రముఖులు తమ సంతోషమును మీరాబెనుగారికి తెలిబుచ్చిరి

మహాత్ముని నాయకత్వము అవసరము

శ్రీ కాళేశ్వరరావుగారి ప్రకటన

బెజవాడ, మే 11 —

శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు మా ప్రత్యేకవిలేఖరితో గాంధిగారినాయకత్వము ప్రస్తుతపరిస్థితులందు దేశమున కవసరమని సూచించుచు ఈ క్రింది ప్రకటనచేసిరి.

మనముకోరిన సంపూర్ణస్వతంత్రమును కాకపోగా జాతీయ ప్రభుత్వమునైన ఇచ్చుటకు నిరాకరించి బ్రిటిషుప్రతినిధి క్రిప్సుగారు వెళ్లిపోయినారు. యుద్ధకాలములో తమ అధికారమును వదులుకొనుటకు బ్రిటిషువారు సమ్మతించుటలేదు. యుద్ధానంతరమునకు స్వతంత్రము ఇస్తారనే ఆశఆంతకంటే లేదు. జపానువారు మనదేశముమీదికి దండెత్తుటకు సిద్ధముగా నున్నారు. ఇట్టి సమయములో రాజాజీ, సెహ్రూజీ మొదలగు వైద్యులు ఆపత్కాలపు మందులు ప్రయోగింపదలచుకున్నారు ఆ మందులు ప్రజలలో నమ్మకము కలుగచేయుటలేదు. ప్రజలలో ఆలజడి ఎక్కువగా నున్నది ఇట్టి కల్లోలమైనస్థితిలో మహాత్మాగాంధిగారు మరల పూర్తిగ కాంగ్రెసుకు నాయకత్వము వహించి దేశమును నడుపుటకు సిద్ధముగా నున్నారను సందేశము శ్రీ మీరాబెనుగారి మూలమున నిన్నటిదినము మాకుచేరినది. వారియొక్క నాయకత్వమును నేను పూర్తిగ అంగీకరించినా నని తెలిపినాను. చిల్లరవైద్యములతో పనిలేదు

సంపూర్ణస్వతంత్రము వెంటనే మనకు కావలెననిన్ని తక్కువ దానిని దేనిని అంగీకరించజాలమనిన్ని మహాత్మాగాంధిగారి నాయకత్వముయొక్క ప్రధాన సూత్రము, జాతీయప్రభుత్వము, రాష్ట్రీయ స్వపరిపాలన అనుపదములకు ఇక తావుండదు. హిందూ ముస్లిము సఖ్యతకు కూడ గాంధిగారే కుదిర్చెదరు. కాంగ్రెసుకు దేశమునకు మరల మహాత్మాజీగారే నాయకులగుట అత్యంత శుభసూచకము. శ్రీ మీరాబెనుగారి సందేశమును ఆంధ్రులకిచ్చి ఈ సందేశము నిచ్చుటకే ఒరిస్సా రాష్ట్రమునకు వెళ్లిపోయినారు. రాబోవు వర్కింగు కమిటీలో ఈ విషయము పూర్తిగా చెల్లడియగును. ఆంధ్రులెల్లరును మహాత్మాజీగారి నాయకత్వమునే శిరసావహించి పనిచేయగలరని విశ్వసించుచున్నాను.

92 బ్రిటిషు విమానముల నష్టము

మే 1-10 మధ్యలెక్క

లండను, మే 12 —

మేనెల 1 మొదలు 10 వరకు జర్మను అధికార ప్రకటనలో తెలిపినట్లుగ 161 గాక బ్రిటిషు విమానములు 92 నష్టమయినవని సాధికారంగా తెలుపబడిన ది. ఇందులో జర్మనులు తెలిపినట్లు మధ్యప్రాచ్యమున ఉత్తరాఫ్రికాలో 32 గాక 15 విమానములు నష్టమైనవి. శనివారంనుండి నిన్నటివరకు ఇటాలియను యుద్ధరంగములలో 8 విమానములు బ్రిటను గోల్పోయినది. ఇటాలియన అధికార ప్రకటనలో తెలిపినట్లు 48 కాదు

సార్వభౌముని తో చర్చిలు సంభాషణ

లండను, మే 12 —

రాజుగారు ప్రధానిచర్చిలుగారికి బకింగుహాము రాజమందిరమున యీవాళ దర్శనమిచ్చిరి. చర్చిలుగారు అక్కడనే విందారగించిరి. రాజుగారు ఇండియా కొత్త వైస్రాయి మౌంట్‌బాటన్ గారికి కూడా దర్శనమిచ్చిరి.

ఈవాళ తమ పట్టాభిషేక సాంవత్సరోత్సవమైనందున రాజదంపతులు లండనులో శాంతముగా ప్రొద్దుపుచ్చిరి

ఖాన్సారులు కాంగ్రెసులో చేరెదరా?

ఖాన్సారులవైనిషేధము తొలగించుటకు సి. ఆర్. యత్నములు

(మా రాజకీయ విలేఖరి)

చెన్నపురి, మే 13.—

శ్రీ సి. రాజగోపాలాచారి, ఖాన్సారు నాయకుడగు అల్లామా మష్రూకీని నిన్న నిచ్చట చూచెననియు, ముస్లింలీగు అధ్యక్షుని వైఖరితో ఖాన్సారు నాయకుడు విసువుచెందెననియు, కొలదిరోజులలో ఖాన్సారులు కాంగ్రెసులో చేరుటా, చేరకపోవుట అనదాని సందర్భమున ఒక నిర్ణయమునకు రానున్నట్లును రూఢిగ తెలియుచున్నది.

ఖాన్సారునాయకుడగు అల్లామా మష్రూకీ రాయచెల్లూరు జెయిలులో భారత రక్షణ నిబంధనలక్రింద నిర్బంధము నందుంచబడి అనారోగ్యకారణమున, మద్రాసురాష్ట్రము వదలకుండ నందుమరతుపై జెయిలునుండి విడుదలచేయబడి మద్రాసులోనుండి యిదినసంగతి ఎల్లరెరింగినదే మూడునాలుగు మాసములక్రితము మద్రాసులో ఖాన్సారులు సమావేశమై జరుపుకొనినప్పటినుండియు, ఖాన్సారునాయకుడగు అల్లామామష్రూకీ, లీగు అధ్యక్షుడగు జిన్నాగారు కాంగ్రెసుతో రాజీ ఒడంబడుటకు ఏమరతులు కోరెదరో తెలుపవలసినదిగ సన్నిహిత మిత్రులద్వారా విశ్వప్రయత్నము జేయగ, లీగు అధ్యక్షుడ జిన్నాగారు దాని నాలింపక పోవుటయేగాక అవహేళన జేసెనని తెలియుచున్నది అప్పటినుండియు శ్రీ సి. రాజగోపాలాచారి ఖాన్సారులు కాంగ్రెసులో చేరిన దేశమునకు జరుగు శ్రేయమునుగూర్చి వారికి నచ్చజెప్పుచుండెననియు, కొన్నివారముల క్రితము ఖాన్సారులు కాంగ్రెసులో చేరనున్నట్లు వారి నాయకుడు ఒక ప్రకటన చేయనని తలంపబడెనుగాని కొన్ని అనివార్యకారణములచే అది సంభవింపలేదనియు తెలియుచున్నది

సి. ఆర్. ఢిల్లీప్రయాణ రహస్యం

ఇది యిట్లుండ శ్రీ సి. రాజగోపాలాచారిగారు అలహాబాద్ ఆ. భా. కాంగ్రెసు సంఘ సమావేశానంతరం ఢిల్లీకిపోయి వైస్రాయి కార్యవర్గ సభ్యులతోను ముఖ్యముగ హోంమెంబరు మాక్స్‌వెల్ గారితోను సంప్రదించిరనియు ఆసంభాషణలు ఖాన్సారు సంస్థపైననూ, వారినాయకుని పైననూ నిషేధము తొలగించుటగూర్చియే జరిగెనని తెలియుచున్నది

ఆఖరు ప్రయత్నం

శ్రీ సి. రాజగోపాలాచారిగారి పాకిస్తాన్ తీర్మానానంతరం అదిఉత్తరాగా గొని అల్లామా మష్రూకీ ఆఖరు ప్రయత్నమును జేసెననియు, దానినిగూడా లీగుఅధ్యక్షుడు ఏదో సాకుజెప్పి లక్ష్యము జేయలేదనియు, వారిరువురికిమధ్య జరిగిన తీవ్రవార్తలవల్ల వెల్లడిఅగుచున్నదనియు, అందువల్ల లీగు అధ్యక్షునివైఖరితో ఖాన్సారు నాయకుడు అసంతృప్తిచెందెననియు, ఇల్ కాంగ్రెసులో చేరుటో లేక చేరకపోవుటయో త్వరలో నిర్ణయం జరుగనున్నట్లును తెలియుచున్నది

సింహళ రక్షణార్థులు

సౌకర్యముల అవసరము

చెన్నపురి, మే 13 —

శ్రీ వి. చక్రయ్యశెట్టిగారి అధ్యక్షతన నిన్న సాయంత్రము రిప్పన్ భవనములో జరిగిన సభలో సింహళ రక్షణార్థుల అవస్థలనుగురించి సింహళ భారత మహాజన సభ ప్రతినిధి శ్రీ ఏ ధర్మరాజన్ శెట్టిగారు తెలిసించిరి

ధర్మరాజుశెట్టి మాట్లాడుచూ, సింహళీయులకు భారతీయులకు గల సంబంధము సన్నిహితమైనదైననూ, ఇట్టితరి భారతీయులచ్చట వుండుటవల్ల బర్మీయులచే భారతీయులు పొందింపబడిన గతియే సింహళమందలి భారతీయులకుపట్టవచ్చునని భయము లేకపోలేదనిరి. భారతీయులు లేక ఒక్కపని అచ్చట నాగదు. జపానుబాంబుల అనంతరము కొలంబోలో మిగిలినది చాలభాగము భారతీయులేనని ఆ గవర్నరు దెలిపియుండెను సింహళీయులు భారతదేశమునందు నాణెముల మార్చుకొను సందర్భమున పడుచున్న ఇక్కట్టుల ప్రభుత్వము దీర్చవలెననిరి సింహళ మందలి భారతీయులకే మాత్రము బాధ గలిగింపబడినను భారతదేశ మెంత మాత్రము సహించదని నెహ్రూ పండితుడు తన సింహళ యాత్రయందెరిగించి యుండెను. దానిని మరువరాదని చెట్టిగారు కోరిరి. శ్రీ చక్రయ్యశెట్టి, కె భాష్యంగారలు సింహళ భారతీయులకు సౌకర్యములు గూర్చి రక్షింపవలసిన అవసరమును తెలిపిరి

ఆస్ట్రేలియా ధైర్యంగా నిరీక్షించుచున్నది

విమానశాఖామంత్రి ప్రకటన

మోరెస్బీమీద జపాను విమానదాడి విమర్శ

మెల్బోర్నె, మే 12 —

మోరెస్బీరేవుమీదను హారన్‌దీవిమీదను జపానువిమానదాడియొకటి జరిగెనని మంగళవారము నాడు ఆస్ట్రేలియా ప్రభుత్వము ప్రకటించెను అంతకు పూర్వము 10 రోజులవరకు జపానువిమానాలు ఆ ప్రదేశాలమీద దాడి సలుపలేదు. కారణ మేమనగా జపానువారి విమానములు కోరలు సముద్రము వద్ద జరిగిన నౌకాయుద్ధమునకు అక్కడ హాజరై యుండెను

బూయాడి దీవులమీద జరిగిన ఆస్ట్రేలియను విమానదాడి సందర్భములో ఇచటి యుద్ధ సామగ్రులు కొరలమీదను భవనముల మీదను బాంబులు వేయబడెను కాని, ఆ దీవులలో జపానుసేనలు దిగియుండె నని అంగువల్ల అనుకోరాదు. అచటకు జపానువారు కొంత సామగ్రిని మాత్రము చేర్చియుండిరి.

కొన్ని జపానువాలల మీద బాంబులు వేయబడెనని చెప్పుటలో అర్థమేమనగా కోరలుసముద్ర ప్రాంతంలో జపానువారు చేర్చుచుండిన సేనలు కొన్ని ఆదీవులవద్ద నున్న నావలోకి ఉండెను, అని జనరలు మాకార్థరుగారు ప్రకటించిరి.

కోరలు సముద్రములో మిత్రమండలియుద్ధ నౌకాదళవివరం

బర్లిను, మే 12 —

పాంగైనుండి బర్లినుకు యీక్రింది రీతిగా ఒకవార్తవచ్చెను జపాను యుద్ధ నౌకాదళములోని ఒక జపాను ఉద్యోగి యిట్లు చెప్పెను.

కోరలుసముద్ర ప్రాంతమునకు మిత్రమండలివారిని యీక్రింది నావలు వచ్చెను. 2 పెద్ద యుద్ధనావలు 5 క్రూయిజర్లు (వానిలోరెండు త్రేమ బళ్ళొకటి 10 వేలటన్నులనావ) 6 లేక 7 డెస్ట్రాయర్లు వచ్చెను. ఆ నౌకాయుద్ధమునుగూర్చిన వివరములను ఇంతకంటె ఏమియు చెప్పజాలము. యుద్ధతంత్ర వ్యవహారములకు భంగకరము గనుక యింతకంటె చెప్పజాలను.

ఆస్ట్రేలియను సైనికశాఖామంత్రి ధైర్యం

మెల్బోర్నె, మే 12:—

అమెరికాయొక్కయు ఆస్ట్రేలియాయొక్కయు సైన్యములు రెండును చేరి పసిఫిక్కు మహాసముద్రంలో బ్రహ్మాండమైన బలముగానున్నవి

అత్యధికమైన ఆయుధ సన్నాహములతో యీ సైన్యములు చాలా బలవత్తర మొనర్చబడెను అని ఫోర్డుగారు మంగళవారంచెప్పిరి.

ఆస్ట్రేలియను విమానశాఖామంత్రి ఉత్సాహము

ఆస్ట్రేలియను విమానశాఖా మంత్రియగు డ్రేకుఫోర్డుగారు మంగళవారమునాడు ఇట్లు చెప్పిరి.

అమెరికను విమానదళమున్నూ ఆస్ట్రేలియా విమానదళమున్నూ కలిసి సమయానికి వేచియున్నవి యింతబలంగా ఆస్ట్రేలియా ఇదివర కెన్నడును యుద్ధానికి సిద్ధముకాలేదు. ఆస్ట్రేలియాను ప్రధానమైన ఆశ్రయస్థానంగా ఏర్పాటుచేసికొని అమెరికను విమానబలము చుట్టుప్రక్కల యావత్తు ప్రదేశాలలోను పనిచేయుచున్నది. కనుక మనము ధైర్యము వహించుట అవివేకంకాదు

ప్యారిస్ ప్రాంతమున బాంబులు

శరపరంపరలుగాపడుట

న్యూయార్కు, మే 12 —

ప్యారిస్ ప్రాంతమున శరపరంపరలుగా బాంబులుపడెనని యు, అనేక హోటళ్ళకు రైల్వేస్టేషనులకుకూడా నష్టంకలిగిందని విచీనంకి వార్తను ట్రాన్సరేడియో వైర్‌లెస్ అందుకొన్నట్లు దెలుపుచున్నది. ఈవార్త బలముగా సెన్సారు చేయబడెను

కార్పొరేషను డిపార్టుమెంటుల తణిఖీ

మద్రాసు, మే 13 —

సిటీ కౌన్సిలులోని పార్టీ నాయకులు సాయంత్రం అప్పుడప్పుడు కార్పొరేషను డిపార్టుమెంటుల తణిఖీచేయ నియ్యవలెనని ప్రభుత్వము కోరినవిషయము చర్చింపబడి ప్రభుత్వసూచన నిరాకరింపబడెను. ఏ శాఖలోగాని తప్పుజరిగినచో ఆ శాఖను కమిషనరు పరిశీలింప వచ్చునని అంగీకరించబడెను.

లండన్, మే 12. —

1939 సం॥ సెప్టెం 3 వ తేదీనుండి 1941 సెప్టెం 2 వ తేదీవరకు రెండేండ్ల యుద్ధంలో బ్రిటిషు సామ్రాజ్య సైనికులు అన్నితరగతులవారు 183550 మంది నష్టమైరని కామన్సు సభలో అట్లీగారు ప్రకటించిరి

కెర్చి ద్వీపకల్ప యుద్ధప్రాముఖ్యత

కొన్నిదినాలలో ఫలితం తేలునను సూచన

క్రిమియా పోరాటమున జర్మనులకు దెబ్బ

ఉత్తర ప్రాంతమునమాత్రం రష్యనులు వెనకకు తగ్గిరి

లండను, మే 13 —

కెర్చి ద్వీపకల్పయుద్ధము నిన్న నంతా జరిగినది. ఇంకా జరుగుచున్నది, అని మాస్కో రేడియోమీద అమెరికనువ్యాఖ్య తెలుపుచున్నది. చాలా పెద్ద జర్మను సోవియటుసేనలు అంగులో పాల్గొనుచున్నవి. జర్మనులు ఆశ్వికబలములను, టాంకులను, కాల్బలమును కూడ కేంద్రీకరించియున్నారు. కాల్బలంలో ఇటాలియను, రుమేనియను సేనలున్నవి.

ఆక్సినువారి వెదిరించుచున్న రష్యనుసేనలు జెనరలు కోజ్లావు నాయకత్వమున నున్నవి. ఆతడు గత డిసెంబరులో జర్మనులవద్దనుండి కెర్చిని తిరిగి పట్టుకొన్న రష్యనుసేనకు నాయకుడుగా నుండెను.

కాకససుకు మరింత సమీపంగా చేరవలెననిజర్మనులు చేసే యత్నమును రష్యనులు ఓడిస్తారని మాస్కోలో నమ్మకమున్నది.

ప్రస్తుత పోరాటఫలితము కొద్దిదినాలలో స్పష్టం కాగలదు.

అధికార ప్రకటన —

మాస్కో, మే 13·—

సోవియటు నడిరాత్రి (మంగళవారం) ప్రకటన ఇట్లు తెలిపినది —

మే 12 న కెర్చి ద్వీపకల్పమునందు ప్రచండ యుద్ధము, జరుగుచునే యుండెను. ఇతర యుద్ధప్రాంతములందు ముఖ్యమైన దేమీ జరుగలేదు. సరిజూడబడిన లెక్కలబట్టి మే 10 న ముందు తెలిపినట్లు 88 గాళ, 80 జర్మను విమానములు నాశన మొనర్చబడినవి. మే 11 న 42 జర్మను విమానములు నాశన మొనర్చబడెను. మాకు 16 విమానములు నష్టమైనవి."

టాంకుయుద్ధం

మిట్టమధ్యాహ్న ప్రకటనలో రాత్రి ముఖ్యమైన దేమీ జరగలేదని తెలుపబడెను. అనుబంధ ప్రకటనలో దక్షిణ రంగమున టాంకు యుద్ధము జరిగినట్లును, ఒక ప్రాంతమున సోవియటు టాంకులు 200 నాజీలను రూపుమాపి, జర్మను సైనికులతో నిండియుండిన 11 అడ్డుగృహములను నాశనం చేసినవని తెలుపబడెను.

కాలినిన్‌రంగమున 100 మంది జర్మనులు హతులైరి. యుక్రేనులోని గోరిల్లా దళములు రెండు హంగేరియను రెజిమెంట్లకు అమిత నష్టం కలిగించి, ఒక పెద్ద నాజీ శిక్షాదళమును తుడిచివేసిరని అందులో తెలుపబడెను.

జర్మను ప్రకటన

బర్లిను, మే 12 —

మంగళవారం మిట్ట మధ్యాహ్నం జర్మను సైన్యకమాండువారు ఇట్లు ప్రకటించిరి.

క్రిమియాలోని కెర్చి ద్వీపకల్పమున బలిష్ఠమైన జర్మను విమాన జట్లు సహాయపడుచుండగా జర్మను, రుమేనియను సేనలు మే 8 న దాడి ప్రారంభించెను. అప్పటినుండి యుద్ధం జోరుగా సాగుచున్నది

పెద్దయెత్తున యుద్ధము

లండను, మే 12 —

క్రిమియాలో జరుగుచున్న పోరాటము ఈ సంవత్సరములో ఇంతవరకు జరిగిన మొదటి పెద్ద యుద్ధము. ఇంకా ఉత్తరమున విజృంభణక్రమప్రతిపదికముగా జర్మనులు క్రిమియాలో వసంతోద్ధతిని ప్రారంభించిరని కొందరంటున్నారు ఈ పోరాటము గురించి సోవియటు నడిరాత్రి ప్రకటన తెలిపినది కాని మిట్టమధ్యాహ్న ప్రకటన ఏమీ ప్రస్తావించ లేదు. నాజీదాడి పెద్దయెత్తున జరుగుచున్నట్లు లండనులో తెలిసినది. 15, 20 మైళ్ల వెడల్పు రంగములో అనేక డివిజనుల ఆక్సిను సేనలు టాంకులు విమానముల సహాయముతో యుద్ధం చేయుచున్నవి. మంచి వాతావరణములో, గట్టి నేలమీద, ఉత్తరభాగమున జర్మనులు కొంత జయం పొందిరి కాని, ఇతర చోట్ల అమితనష్టం కలిగించి వారిని రష్యనులు వెనకకు తరిమిరి. జర్మనులు ఇప్పుడు తమ తొలిస్థావరములకు వెళ్లిపోవలసి వచ్చెనని అనుకొంటున్నారు

దక్షిణరంగమున ఆజావు సముద్రకోస్తా పొడుగున, డాన్‌టెట్జ్‌లోకూడ యుద్ధం జరుగుచున్నట్లు మాస్కో తెలిపినది. మిట్టమధ్యాహ్న ప్రకటనకు అనుబంధముగ "శత్రు ప్రతిఘటనా స్థలములపై దాడి" అని తెలిపినది. జర్మనులు దక్షిణమున విజృంభణ ప్రారంభించగా, రష్యనులు ఉత్తరరంగ ప్రాంతములందు ఒత్తిడి సాగించుచున్నారు. ఇల్మెను సరస్సు ఈశాన్యమునశత్రుసేనల బలాధిక్యం గలిగి" జర్మను శ్రేణులను ఛేదించుకొనివెళ్లి, ఒక బలిష్ఠ స్థావరమును పట్టుకొనినవని జర్మను రేడియో తెలిపినది జర్మనులు తర్వాతి ఆ స్థలమును పట్టుకొని "పదేపదే శత్రు దాడులనుండి జర్మనులు రక్షించిరని జర్మనులు తెలిపిరి.

ఇల్మెను సరస్సు ఆగ్నేయమునతీవ్రయుద్ధము సాగుచున్నది. కాలినిన్, లెనిన్‌గ్రాడు రంగములందు గోరిల్లాలు జర్మను సేనలను విస్తారంగా చంపుచూ, రాకపోకలను తారుమారు చేయుచూ, సరఫరాలను, పట్టుకొనుచు, నాశనం చేయుచుండిరి.

లూహిరంగమున రష్యను నష్టము

ఉత్తర ప్రాంతములందు సోవియటు ఒత్తిడి ఎక్కువగా నున్న సంగతి ఫిన్నిషు అధికార ప్రకటనద్వారాకూడ తెలియుచున్నది లూహిరంగమున సోవియటుసేనల జరిపిన వ్యర్థమైన దాడులలో 11 వేల రష్యనులు హతులైరనిన్నీ, అక్కడ రష్యనులు మూడు డివిజనులను, రెండు కాల్బల బ్రిగేడులను, స్కీ దళములను వినియోగించుచున్నారనిన్నీ, ఆ ప్రకటనలో తెలుపబడెను.

ఇది వసంతోద్ధతియా ?

రాయిటరు మిలిటరీ విలేఖరి ఇట్లనుమన్నాడు —

వసంతకాల విజృంభణ అని అనేకదినాలుగా జర్మనులు డప్పులు కొట్టుచున్నదానికి ఈ క్రిమియాదాడి ప్రారంభమనుకొనదని అనుకొంటున్నారు. అయినను, ఇది స్థానికవిజృంభణకంటె చాలా పెద్దయెత్తున ప్రారంభింపబడినది గాబట్టి ఇంకా ఉత్తరమున మరింత పెద్ద విశేషానికి ఇది నాదికావచ్చునని అనుకొంటున్నారు.

కెర్చి ప్రాముఖ్యత

రాయిటరు ప్రత్యేకవిలేఖరి·—

జర్మనులు విజృంభణ ప్రారంభించిన కెర్చి ద్వీపకల్పమున సోవియటులకు చాలా సైన్య బలములున్నవి. డిసెంబరు ఆఖరున రష్యనులు ఆ ద్వీపకల్పమును తిరిగి ఆక్రమించినప్పటినుండి తమ బలమును ఎక్కువచేసికొనుటకు వారికి కావలసినంత వ్యవధి ఉండినది. మార్చి ఆఖరున 22 వ టాంకు డివిజనులో చేరిన ఒక టాంకు రెజిమెంటు అంతా సోవియటు రక్షణలను భేదించడానికి పంపబడినది. కాని జరిగిన పోరాటంలో జర్మనులు నిమ్కర్షగా ఓడిపోయిరి.

కెర్చి ఎవరి వశము ననుంటుందో, వారికి ఏమానాధిక్యత ఉంటే, సోవియటు తైలక్షేత్రమైన కాకససుద్వారం వారి ఆదీనమునుండును. రష్యనులు దిట్టంగా ప్రతిఘటించుచున్నారనుట కేమీ సందేహం లేదు తక్కడ నల్లసముద్ర నౌకాదళమునకు చెందిన గట్టి యోధులున్నారు. నేలమీదనేగాక నీకాశమునగూడ బాగా రక్షింపబడుచున్న ప్రాంతంపై జర్మనులు తమ మొదటి తీవ్రమైన దాడిని ప్రారంభించిరి.

జర్మను సేనానుల రాక

లండను, మే 12:—

జర్మను సరిహద్దువద్దనుండి —

మధ్యధరాప్రాంతి జర్మను విమానదళాధిపతి ఫీల్డు మార్షలు కెసల్‌రింగ్ ఇటలీనుండి వెళ్లిపోయినాడని అంటున్నారు. ఇతర రంగములలో కావలసినందున మధ్యధరా ప్రాంత జర్మను విమానబలము తగ్గించబడినదట రోమెలు సేనాని లిబియానుండి వెళ్లిపోయినాడట. అతనికి రష్యారంగమున ఒక ప్రాంతమున నాయకత్వము ఇవ్వవచ్చునట.

అనలిస్టు వ్యాఖ్య

లండను, మే 12 —

యుద్ధ క్రమముగురించి అనలిస్టు ఇట్లు వ్యాఖ్య చేయుచున్నాడు —

కెర్చిద్వీపకల్పమున జర్మను విజృంభణ ప్రారంభించుట నేటివార్తలలో గొప్పది ఇది స్వరూపంలోను, లక్ష్యంలోను స్థానికమే అయినను జర్మనులు అనేకడివిజనులను టాంకులు, డైవుబాంబర్ల సహాయంతో దూకించుటతో మామూలుకంటె పెద్దఎత్తునే జరుగుచున్నది. క్రిమియాలో తమ స్థితికి రష్యనులు అక్కడ ఉండడం ప్రమాదకరమని వారు భావించుచున్నట్లు స్పష్టమైంది. అక్కడ నుండి రష్యనులను తొలగించుటకు వారు తెగించి యత్నించుచున్నారు. కెర్చినిమాత్రం పట్టుకొని ఉండడం ఏ పక్షానికి తొక్కువ లాభంకాదు కాని అది రష్యనువశంలో నుంటే జర్మనులకు యెక్కువ ఉపద్రవం జర్మనుల వశంలోనుంటే అంత ఉపద్రవకరం కాదు. ఏలననగా జర్మనులు ఇంకా ముందుకు పోవలెనంటే కెర్చి జలసంధిని దాటవలెను. అది అయిదుమైళ్ల వెడల్పు, జర్మనులకు పెద్ద ఆటంకంగా నుండగలదు కాని రష్యనులు తమ స్థావరములను గట్టిగా రక్షించుచున్నారు. ఉత్తరభాగమున మాత్రము కొద్దిగా తగ్గవలసివచ్చినది. జర్మనులు డైవుబాంబర్లను వాడుటవల్ల వారికి స్థానికంగా ఆకాశబలం యెక్కువగా నున్నట్లు తెలియగలదు కాని రష్యనులు తమ ఫైటరుదళాలను కొన్నిటిని అక్కడికి మారిస్తే ఆఅధిక్యత పోతుంది.

ఈ దాడి పెద్ద విజృంభణకు నిజంగా ప్రారంభమా అన్నవిషయం అనుమానంగా నున్నది ఈ శీతకాలమంతా ఒకటే పరాజయములు కలుగుచుండినందున, సైన్యాలకు కొంత ధైర్యంకలిగించడానికిగాను త్వరగా ఒక జయమును సాధించడానికి చేసేయత్నంగా ఇది కనిపించుచున్నది కాని స్థానిక విజయప్రాముఖ్యతనుకూడ రష్యనులు బాగా గమనిస్తున్నారు. తప్పకుండా బాగా పోరాడగలరు. జర్మను సైనికులతోపాటు ఇతర రాజ్యాలసేనలను ఈ దాడిలో నాజీలు ఎక్కువ వాడుచుందురు.

రష్యాలో ఇతర ప్రాంతములందు తెప్పదగిన సంగతులు లేవు రష్యనులపైవిషవాయువును ప్రయోగిస్తే, జర్మనులపై మేముకూడ విషవాయువును ప్రయోగిస్తామని చర్చిల్ గారి బెదిరింపుకు జర్మనులు ఏమి బదులు చెప్పలేదు. బహుశా వారికి విస్మయం కలిగి ఆందోళన పడుచున్నారు తమపయి తిరిగి ద్విగుణీకృతితో పడగల ఆయుధమును వారు వాడుటకు ముందుఎంతైనా ఆలోచించియుందురు. వారి గందర గోళము చూస్తే వారు నిజంగా విషవాయువుప్రయోగింపదలచినట్లే ధ్రువపడుచున్నది.



క్రిమియాలో జర్మనులు విషవాయువు ప్రయోగించలేదు

విషీ, మే 12 —

క్రిమియాలో జర్మనులు విషవాయువు ప్రయోగించారని మాస్కోవార్తలు వచ్చినవి. అందుకు కారణ మేమనగా, జెనరల్ వాన్‌మాన్‌స్టీన్ కొత్తరకం మందుగనిని ప్రయోగించినాడు. అందులోనుండి వెలువడు పేలుడుపదార్థములు గాలి ఒత్తిడిని చాలా కల్గించి, 300 గజాల చుట్టుప్రాంతంలో ప్రాణవాయువును నిరుపయోగ మొనరించును. గత కొద్దిదినములలో రష్యను బాతులలో చాలామందికి గాయములు కనపడనందున విషవాయువు ప్రయోగించియుంటారని పోవియటు పైకమాండువారు అనుకొన్నట్లున్నది, అని బుకారెస్టునుండి విషీవార్తా సంఘానికి తంతివచ్చినది.

మధ్యధరాలో బ్రిటిష్‌నావల నష్టం

మూడు డిస్ట్రాయిర్లు ముంచబడినవి

లండను, మే 12, —

సోమవారం సాయంత్రం మధ్యధరాసముద్రమున జర్మను విమానదాడివల్ల మూడు బ్రిటిషు డిస్ట్రాయర్లు "లైట్లీ", "జాకాల్" "కిప్లింగ్" అనునవి మూడు ముంచబడిన వని అధికారరీత్యా ప్రకటింపబడినది. 500 మంది కిపైగా భద్రంగా నున్నారు. అంటువల్ల మొత్తం జనసమ్మర్దం ఎక్కువగా నుండదు.

ఈ డిస్ట్రాయర్లలో "లైట్లీ" (1920 టన్నులు) 1940 లో పూర్తి అయింది. లెఫ్టినెంటు తరగతికి చెందినది.

"జాకాల్", "కిప్లింగ్" 1690 టన్నులవి. జావలిన్ తరగతికి చెందినది ఒకటే రకంనౌకలు రెండున్నూ 1939 లో పూర్తి అయినవి

'లైట్లీ' ప్రపంచంలోని ఆ తరగతి నౌకలన్నిటిలోకి పెద్దది. 86 నాట్లపైగా వేగంగలది. 47 అంగుళముల ఫిరంగులు ఆరుగలది. గత సంవత్సరములో బలమైన ఇటాలియను క్రూయిజరు రక్షణక్రింద మధ్యధరాలో నడుచుచుండిన రెండుకాన్వాయీలను కెప్టన్ ఆగ్నూ నాయకత్వమున రూపు మాపిన బ్రిటిషు తేలిక బంలో "లైట్లీ" ఒకటిగా నుండెను. ఈసారి లెఫ్టినెంటు కమాండరు హుస్సే నాయకుడుగా నుండెను.

అడ్మిరాల్టీ ప్రకటన

అడ్మిరాల్టీవారు ఈ క్రింది ప్రకటనచేసిరి. "తూర్పు మధ్యధరా సముద్రములోనిన్న (సోమవారం) సుధ్యాహ్నం మనడిస్ట్రాయర్లు నాలుగు కలిసి వచ్చుచుండగా జర్మనువిమానములు దాడిజరిపినవి. రాజుగారి నావ "లైట్లీ" (లెఫ్టినెంటు కమాండరు హుస్సే, డి. యస్. ఓ, డి. యస్ సి. రాయల్. నేవీకి) దెబ్బతగిలి, అది మునిగిపోయినది. సాయంత్రం మిగిలిన మూడు డిస్ట్రాయర్లమీద మరొకసారి జర్మను విమానములు తీవ్రంగా దాడిజరిపినవి. "జాకాల్" "కిప్లింగ్"(కమాండర్ సెంటుల్లేర్, డి.యస్ సి., రాయల్ నేవీ) కిరెంటికి కూడ దెబ్బతగిలెను. "కిప్లింగ్" మునిగిపోయింది. "జాకాల్"ను లాగుకొనివెళ్లిరి. కాని దానిని రక్షించడం అసాధ్యమైనందున మనవారే దానిని వీడువన ముంచివేయవలసివచ్చెను. లైట్లీ, జాకాల్, కిప్లింగ్ అను ఈమూడు నావలలో నష్టమైనవారిగురించి వారి సన్నిహిత బంధువులకు సాధ్యమైనంతత్వరలో తెలుపబడును. ఈ మూడు నావలలో 500 కు పైగా అధికార్లు, నావికులు భద్రంగానున్నారని తెలిసినది. అందువల్ల మొత్తం జనసమ్మర్దం ఎక్కువగాఉండదు. ఈ విమానదాడులలో బ్రిటిషు విమానదళానికి చెందినవో ఫైటర్లు ఒక హెంకెలు 111 రకం జర్మనుబాంబరును నాశనంచేసినవి. మరి రెండు హెంకెలులను, అయిదు జంకరుబాంబర్లను పాడుచేసినవి."

లిబియా యుద్ధవర్యలు

కెయిరో, మే 12 —

మధ్యప్రాచ్య అధికార ప్రకటన.

నిన్న మన తేలికదళములకునూ, శత్రు గస్తీదళములకునూ మరల చిన్న ఘర్షణలు జరిగినవి. మధ్యప్రాంతమున ఒక శత్రు తేలిఫ్నిదళం నోరుమూయించబడినది.

సైరినేకా ముందరి ప్రాంతమున బ్రిటిషు ఫైటరు విమానములు మామూలు ప్రకారం తిరిగినవి ఈజిప్టు కోస్తాప్రాంతమున ఒక ఇటాలియను బాంబరు కూల్చబడెను.

వీషికి జర్మని కోరికలు

ట్యూనిసు కార్సికాలను ఇటలీ ఆక్రమింపచేయు బెదరింపు

గోరింగుగారి పారిసుప్రయాణపు వుద్దేశము

మార్షలు పేటా అవసరముగా విషీ చేరుట

ఫ్రెంచి సరిహద్దు, మే 12 —

ఫ్రాన్సునకు వచ్చియున్న ఫీల్డుమార్షలు గోరింగుగారు అత్యంత విశేషమగు జర్మను రహస్యములను విషీ ఫ్రాన్సునకు తెలుపవచ్చి యున్నట్లు తెలుపబడుచున్నది. విషీ ప్రభుత్వము జర్మనీ కోర్కెలకు ఒప్పుకొననిఎడల ట్యూనిస్ కార్సికాలను ఇటలీ ఆక్రమించుటను జర్మనీ అనుమతించగలదనివారు యం. లవాలుగారిని బెదిరించినట్లు చెప్పబడుచున్నది.

రాజ్యాంగ వర్గాలద్వారా అందినవార్తలు బట్టి యం లవాలుగారు ఆక్రమిత ఫ్రాన్సు సరిహద్దులో గల మార్సిన్సుయందు ఫీల్డు మార్షలు గోరింగుగారితో మాట్లాడారని తెలుస్తున్నది

మార్షలు పేటాగారు విషీకి తిరిగి వచ్చుట

విషీ, మే 12·—

మార్షలు పేటాగారు తమ ఎస్టేటునుండి యీ వారం ఉదయం తిరిగి విషీకి వచ్చారు వారిని స్టేషనులో ఎం. లవాలుగారు కలుసుకొనిరి. ఇద్దరు వెంటనే మోటారు బండిలో విషీ ప్రభుత్వ ప్రధానకార్యాలయానికి వెళ్లిరి

ఫ్రెంచి సైనికాధికారులు నాజీ సలహా ననుసరిస్తున్నారు

మాస్కో, మే 12·—

ఫీల్డు మార్షలు గోరింగుగారు ఫ్రాన్సుకు వెళ్లిన విషయమై అధికార ప్రకటన యొకటి ప్రకటింపబడనున్నట్లు బాగా తెలిసిన స్వీడిష్ వర్గాలు నమ్ముచున్న దని స్టాక్‌హోమునుండి టాస్‌వార్తా సంఘానికి అందిన వార్త తెలుపుచున్నది

విషీ ఫ్రాన్సుధోరణి యీ వారంలోగా స్పష్టమగునని ఆ వార్త తెలుపుచున్నది ఫ్రెంచి సైనికాధికారులు రూనులోగల జర్మను సేనాని రంస్టెడ్ ప్రధాన కార్యాలయముతో సంపర్కమేర్పరుచుకొని యిపుడు జర్మనుల సలహాలను అనుసరిస్తున్నారు. సైన్యముల నడకలు సాగుచున్నవి.

అబిసీనియాలో బ్రిటిషుసేన తగ్గినది

అధికార స్థాపనకథలు అబద్ధములైనవి

మిత్రమండలికి సహాయం గురించి చక్రవర్తి ఉద్దేశములు

లండను, మే 12 —

అడ్డిస్,అబాబాలోని రాయిటరు ప్రత్యేక విలేఖరినుండి —

అబిసీనియాను బ్రిటిషువారు తమరక్షణ క్రింద ఉంచే రాజ్యంగా చేయదలచినారనే నిందలు జరిగిన సంగతులబట్టి అబద్ధములని రుజువయినవి — ఇప్పుడు అబిసీనియాలో బ్రిటిషుసేనలు బయటికి కనిపించుటలేదు అడ్డిస్ అబాబాలో బ్రిటిషుఅధికారంఅంతా డిరెడావా రైలు మార్గం, రేడియో, పోలీసు మీద మాత్రం ఉన్నది. ఇటాలియనులను ఖాళీచేయుట పూర్తిఅయినట్లైతే ఇదికూడతొలగిపోతుంది. పూర్వం అడ్డిస్ అబాబాలో నుండిన 37 వేల మంది ఇటాలియనులలో ఇప్పుడు కొద్దివేల మంది మాత్రమే ఉన్నారు అందులో స్త్రీలు పిల్లలు కొంతమందిఉన్నారు. వారిని ఇటలికి తీసుకొని వెళ్లుటకు ఇటాలియను నావల రాకకై వారు ఎదురుచూచుచున్నారు.

మిత్రమండలికి సహాయము

చక్రవర్తి నాతో మాట్లాడుచూ ఇట్లనెను. "దేశంలో వ్యాపారం, సంపద మళ్లీ ఏర్పడినగాని, మిత్రమండలివారి యుద్ధకృషికి ఎథియోపియనులు ఏమంత ఎక్కువసహాయం చేయగలరని నేను అనుకోను కాని, చేతనైనంతవరకు నాదేశం సహాయంచేయును"

ఇప్పుడు అబిసీనియాలో అధికారగెజెటు ప్రతివారం ప్రకటింపబడుతుంది, అందులో శాసనములు ప్రకటించుటద్వారా ప్రభుత్వం జరుగుచున్నది కాని ఏ శాసనమునకైనా ముఖ్యనాయకులకు ఆక్షేపణఉంటే త్వరగా తెలుపుతారు. చక్రవర్తి బ్రిటిషువారితో మంచిదేరం కుదుర్చుకొనలేదని తోచినప్పుడు వారు ఆ శాసనానికి ఆక్షేపణతెలిపిరి.

యూనానుసరిహద్దులకు జపానుసేనలు తరుమబడెను

కోలంకం మాండలేలవద్ద పోరాటమింకను సాగుచున్నది

వ్వెగినువై జపానుసేనలు దండయాత్ర

యూకు ఉత్తరంగా బ్రిటిషు సేనలు మరలిపోవుట

జపానుసేనల యెదురుదాడి ప్రయత్నములు

డిల్లి, మే 13 —

మే 10 వ తేదీ ప్రాతఃకాలమందు జపానుసేనలు వ్వెగినుమీదకు దండెత్తెను. బ్రిటిషు సేనలు యూకు ఉత్తరముగా మరలిపోయెను, అని బర్మా అధికార ప్రకటనచేయబడెను. (అ. ప్రె)

చంకింగు, మే 12 —

జపానుసేనలు 80 మైళ్లు వెనుకకు తరిమివేయబడెను జపానుసేనలు యాంగ్నే సమీపములోనున్న వాంటింగువద్దకు వెనుకకు మరలిపోయెను.

చైనా ప్రభుత్వపు ప్రచురణ శాఖామంత్రి ఇట్లు చెప్పెను.

బర్మాలోని జపానుసేనలు బర్మాలో తమ స్థావరములను కట్టుదిట్టముచేసికొనుటకు జపానువారికి వ్యవధి ఇవ్వకూడదు. అందుకొరకే చైనా సేనలు పోరాటమును సాగించుచున్నవి.

ఈ పని నెరవేర్చుటకు విమానబలము చాలా ముఖ్యముగా చైనావారికి కావలసియున్నది.

సాల్వీనునదివద్ద జపానుసేనలు నిరోధింపబడెను

చంకింగు, మే 12·—

సాల్వీనునదీ ప్రాంతములో జపానుసేనల గమనము నిరోధింపబడిన దని చైనాప్రభుత్వాధికారులు ప్రకటించిరి. కోంకం మీదకు జపానుసేనలు టాంకుదళములతో దండెత్తివచ్చెను. కాని వెనుకకు తరిమివేయబడెను. విమానదళములతో మూడోసారి దండెత్తి వచ్చుటకు జపానుసేనలు ప్రయత్నించెను కాని మూడోసారి కూడా వెనుకకు తరిమివేయబడెను. ఇచట జరిగిన పోరాటములో 200 మంది జపానుసైనికులు మరణించిరి, లేదా గాయపడిరి. కోంకంవద్ద ఇంకను పోరాటం జరుగుచునే యున్నది.

మాండలేవద్ద యుద్ధము

మాండలేనగరమునకు ఉత్తరముగా చైనాసేనలు జపానుసేనలతో పోరాడుచునేయున్నవి. భామోవద్దకు, మిట్కినా వద్దకు జపానుసేనలు చేరనప్పటికీ అచట చైనాసేన లింకను మిగిలియున్నవి. ఆచైనా సేన లింకను పోరాడుచునే యున్నవి.

జపానువారు లంగ్లింగు ప్రాంతానికి చేరినారు. బర్మాచైనా సరిహద్దువద్ద చైనాలోనున్న యూనాను పరగణాలో లంగ్లింగు ప్రాంతంవరకు మాత్రమే జపానుసేనలు రాగల్గినవి. ఆ సందర్భంలోనే జపానుసేనలను చైనావారు 30 మైళ్లు వెనకకు వెడలగొట్టిరి బర్మాసరిహద్దుకు 60 మైళ్ళదూరంలో వున్న చెఫాంగుకు యీశాన్యంగా 40 మైళ్ల లోలంగ్లింగుకున్నది.

బ్రిటిషువిమానదాడి

ఢిల్లీ, మే 12.—

ఉత్తరబర్మాలోఉన్న జపాను మోటారు దళములమీదకు బ్రిటిషు విమానాలు వెళ్లి మరఫిరంగులను ఆ మోటారు శ్రేణిపై కాల్చెను.

యూనానువద్ద జపానుసేనల ఎదురుదాడి

చంకింగు, మే 12·—

యూనానువద్దకు జపానువారు కొత్తసేనలను తీసికొనివచ్చి ఎదురుదాడిని సాగించుచున్నారు.

కాని యింతవరకు జపానుసేనలు యూనానుధరిహద్దులనుండి వాంటింగువరకు 50 కిలోమీటర్లు అనగా 37 మైళ్లవరకు వెనుకకు తరిమివేయబడెను. ఇంకను కొన్ని జపానుసేనలు మెంగ్నావో వద్దనే మిగిలియున్నవి.

బర్మా-యూనాను సరిహద్దువద్ద జపానువారు ఒక డివిజనుసేనతో పోరాడుచున్నారు అనగా 20 వేల మంది జపాను సైనికులు అచట పోరాడుచున్నారు. అందులో ఒకపటాలం లాషియోలో రిజర్వుగా ఉంచబడినది. ఒక పటాలంమాత్రమే యూనాను పరగణాలో ప్రవేశించింది.

బర్మాలోనికి జపానువారు 5 డివిజనుల సేనలను రప్పించియున్నారు తరిమివేయబడిన జపాను సేనలు తిరిగి కొత్తసేనలను తీసికొని వచ్చియుండవచ్చును. చైనా-బర్మారోడ్డుమీద నున్న సాల్వీను వంతెన మీద బాంబులు వేయవలె నని జపానువారు ప్రయత్నించిరి. కాని దానికి యింకా ఈశాన్యంగాఉన్న పావుస్టానుమీద జపానువారి బాంబులు పడెను.

వాంటింగువద్ద జపానుసేనలు మే 1 తేదీని చేరియుండెను అక్కడకు చేరినపిమ్మట జపానుసేన రెండుభాగాలుగా చీలి ఒకటి బర్మా-చైనారోడ్డు మీదుగాను, మరొకటి ఆరోడ్డుకు దూరంగాను విస్తరించెను. చైనాసేనను 2 వైపులనుండి చుట్టుముట్టవలె నని ఆవిధంగా చీలిపోయెను. ఒక జపానుసేన సాల్వీను నదిఎగువగా పోయెను. అచట నొక వంతెనను పగలగొట్టవలెననియు చైనాసేనలు ఆ వంతెనదాటకుండా చేయవలెననియు జపానువారు యోచించిరి. కాని జపానువారిని ఇరువైపుల నుండియు చైనావారు నిరోధించిరి. చైనాలోని అమెరికను విమానదళము జపానుసేనలపై బాంబులు వేసెను.

మిట్కినావద్దనుండి వచ్చుచుండిన చైనాసేనను అరికట్టవలె నని జపానుసేనలు మాండలేకు వుత్తరముగా పోయెను. కాని టాంగీ నుండివచ్చిన చైనాసేనలు మేమియో పట్టుకొని వుత్తరమునుండి వచ్చుచున్న మరొక చైనాసేనలతో కలిసి జపానుసేనను లాషియోరంగమువద్ద చుట్టుముట్టెను

సాల్వీను దిగువన, పాపుతరగణాల దక్షిణ భాగంలోను జపానుసేనలు చైనాసేనలు పోరాడుచునే యున్నవి.

చెకియాంగుపరగణాలో జపానుసేనల పోరాటం

చంకింగు, మే 13:—

చకియాంగు పరగణాలో (చైనా ఆగ్నేయభాగంలో) జపానుసేనలు పాయోషిక్ వద్దనుండి ముందుకుచొచ్చుకొని పోవుచున్నవి. పాయోషిక్‌లో యుద్ధాయుధాలు ప్రత్తి ఫ్యాక్టరీలుకలవు మరొక జపానుసేన సయాలోపాను నుండి దక్షిణంగా ముందుకు పోవుచున్నది.

ఇచంగువద్దనున్న రెండు యుద్ధతంత్ర స్థావరములమీదను హాంకోకు 180 మైళ్ల పడమరగా నున్నట్టియు యాంగ్సీనదిమీద నున్నట్టియు లేవుమీద చైనావారు విమానదాడి సల్పిరి.

ఢిల్లీ, మే 13.—

జపానుసేనలు వ్వెగిను ప్రాంతంలో మే 10 తేదిని ఎదురుదాడి సాగించిరి. చిన్న మరఫిరంగులను ఉపయోగించిరి. నేటిదినమంతయును నదీతీరమువద్ద పోరాటము జరుగుచుండెను. శత్రుసైనికులు 800 మందియుండిరి. బ్రిటిష్‌సేనలు తిరిగి ఎదిరించెను.అప్పుడు జపానుసేనలు దక్షిణమునకు పోయెను. సాయంకాలం జపానువారు కన్పించలేదు. జపానుసేనలు నదీతీరమువెంట ఎగువగా మోటార్లమీద పోయెను. బ్రిటిష్‌సేనలు యూకు ఉత్తరంగా పోయెను.

కల్నలు జాన్సనుగారు

(II)

మహాత్మునితో మాట్లాడగోరుట

పటేలు భూలాభాయిగార్లు మహాత్మునితో సంభాషించుట

బొంబాయి, మే 11 —

సర్దారు వల్లభాయి పటేలుభూలాభాయి దేశాయిగార్లు యీవారాళ మధ్యాహ్నము బిర్లాభవనమునకు వచ్చారు. వీరు మహాత్ముని తో వకగంటసేపు రహస్యముగా మాట్లాడారు.

సి. రాజగోపాలాచారిగారి రిటేవల వార్తాలో మహాత్మునితో మాట్లాడుట మొదలైన విషయములనుగురించి వీరు మాట్లాడారని తెలిసింది. కల్నలు జాన్సనుగారు అమెరికాకు వెళ్లేలోగా గాంధిమహాత్మునితో మాట్లాడగోరుతున్నారన్న వార్త నిజమేనా అని అడిగితే యింతవరకు జాన్సనుగారు దీనినిగురించి మహాత్మునకు వ్రాయలేదని చెప్పారు.

జనరలు వావెలుగారు

ఢిల్లీ, మే 12:—

భారత ప్రధానసేనాని జనరలు వావెలుగారు తూర్పుసేనల సేనానాయకులతో కూడా ఈశాన్యసరిహద్దుకువెళ్లి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. వీరు నేడు ఢిల్లీ వచ్చారు.

ప్రజలుకోరితే మద్రాసులో మంత్రివర్గం ఏర్పరుస్తాను

దేశాన్ని నావైపుకు తిప్పుకోడానికి తీవ్రప్రచారం చేస్తాను

మా ప్రతినిధి సూటి ప్రశ్నలకు సి. ఆర్. జవాబులు

సి. ఆర్. కు మహాత్ముని మందలింపు

(మా ప్రత్యేక విలేఖరి)

బెజవాడ, మే 11 —

శ్రీమాన్ సి. రాజగోపాలాచారిగారు నిన్న ఉదయము ఢిల్లీనుండి వార్ధాలో గాంధీగారిని సందర్శించి గ్రాండు ట్రంకు యెక్స్ప్రెస్సులో మద్రాసు పోయిరి.

శ్రీ కాళేశ్వరరావు పంతులుగారు సుస్థిరగానున్నదని తాను స్టేషనుకు రాజాలనందుచే విచారమును తెల్పుచూ లేఖను వ్రాసి రాజాజికి పంపిరి.

రైలు బెజవాడ స్టేషనులో ఆగగానే ఆ రైలులో నేప్రయాణముచేయుచున్న గాంధిజీ ప్రియశిష్యుడు రాష్ట్రమైన మీరాబెనుగారు రాజాగోపాలాచారిగారి పెట్టెలోనికిపోయి కొంతసేపు ముచ్చటించిరి.

తరువాత కమ్యూనిస్టుసోదరులు ఆచారిగారిని దర్శించి ఆరోజుకి బెజవాడలో దిగమని కోరిరి. ఆచారిగారు ఈనెలాఖరులోగా బెజవాడ వచ్చెదమని చెప్పిరి.

మా ప్రత్యేక విలేఖరి వారిని సందర్శించి ఈక్రింది ప్రశ్నలడుగగా వారిక్రింది సమాధానములు నిచ్చిరి.

ప్రచారము చేయుదురా?

ప్ర.—అలహాబాదులో ముస్లిములీగుతో పాకిస్థాను ప్రణాళిక నంగీకరించి రాజీ చేసుకొనవలె ననెడి తీర్మానము వీగిపోయిందైనా దేశమును చీలికలుచేయు ప్రయత్నాలను నిషేధించుచూహూడా ఏ. ఐ. సి. సి. యందు మీకు వ్యతిరేకతీర్మానము ప్యాసు చేయబడెను. మీ తీర్మానమే సక్రమమైనదనియు, కాంగ్రెసు తప్పుమార్గమున నడుచుచున్నదనియు దేశమునుమీవైపు త్రిప్పుకొనుటకు మీరు ప్రచారము చేయుదురా?

జ.—తప్పకుండా ప్రచారము చేసి నావైపుకు దేశాన్ని త్రిప్పుకోటానికి ప్రయత్నిస్తాను.

ప్ర.—మీ తట్టా ప్రచారముచేస్తే కాంగ్రెసు నిబంధనల నతిక్రమించినవారు కారా? ప్రచారము చేయబోయే ముందు ఎ. ఐ. సి. సి. సభ్యత్వమునకు, శాసన సభ్యత్వమునకు రాజీనామా నిస్తారా?

రాజీనామా నివ్వనక్కర్లేదు

జ.—నేనునాతీర్మానములే సక్రమమైనవని ప్రచారము సాగించుటము కాంగ్రెసుకు అవిధేయత చూపించడ మెన్నటికీ కాదు. నేనే సభ్యత్వములకూ రాజీనామా నీయనక్కర్లేదు.

ప్ర.—మీరు ఎ. ఐ. సి. సి. తీర్మానమునకు బద్ధులై హిందూ ముస్లిము సఖ్యతకు వేరే మార్గము లన్వేషించరాదా?

జ.—అవి కాంగ్రెసు పరిశీలించు కమిటీ చేయవలసిన పని.—

ప్ర.—దేశమంతా దేశ విభజన వద్దంటుంటే మీరెందుకు విభజన దేశానికి మంచిదని ప్రచారం చేసారు?

జ.—ప్రస్తుత క్లిష్టపరిస్థితుల్లో దేశానికి నా మార్గమే మంచిది.

మద్రాసులో మంత్రివర్గం స్థాపించెదరా?

ప్ర.—కాంగ్రెసువారు సమతి నీయకపోయినను మీరు మద్రాసులో మంత్రివర్గం స్థాపించుతారా!

జ.—అది మద్రాసు రాజధాని ప్రజాభిప్రాయముపైన ఆధారపడి వుంటుంది ప్రజాప్రభుత్వము కావాలంటే తిప్పకుండా యేర్పాటు చేస్తాను ప్రజాభిప్రాయమును నావైపుకు తిప్పుకోటానికి నేను మద్రాసు రాజధానియంతటా ప్రచారము చేస్తాను ఈ విషయంలో యెంతప్రతికూలాన్నైనా యెగురొంటాను

ప్ర.—కాంగ్రెసువారు మిమ్ములను మదరాసు రాజధానిలో ప్రజాప్రభుత్వముల నేర్పాటు చేయుటానికనుమతి నిచ్చినట్లయితే ముస్లిములీగు పార్టీవారు దేశమంతటా వారి పాకిస్థాను ప్రణాళిక కాంగ్రెసొప్పుకో లేదని మీ మంత్రివర్గంలో చేరకపోతే, తదితర పార్టీలతోగాని పార్టీలతోగాని సమాధానపడి మంత్రివర్గము నేర్పాటు చేస్తారా?

జ.—ఈ విషయము చాలా దూరమైన సంగతి కాన అప్రస్తుతము.

యుద్ధకార్యాలకు సహాయము

ప్ర.—కాంగ్రెసుయొక్క ప్రస్తుతోద్దేశము యేయుద్ధప్రయత్నములందును సహకారము సంపూర్ణముగా నిచ్చుటకు మీ జాతీయ ప్రభుత్వము అన్నివిధాల బ్రిటిషువారి యుద్ధప్రయత్నాలతో సహకారము సల్పుచుందా?

జ.—ఇండియా రక్షణ మే జాతీయ ప్రభుత్వముయొక్క ప్రధానోద్దేశమై వుండవలసిన పని. అప్పుడు యీకుళ్ళంక లన్నీ అప్పుడడ్డుకోవు

ప్ర.—మద్రాసురాజధానిలో ప్రజాప్రభుత్వము యుద్ధప్రయత్నములకు సహాయపడకుండా, యుద్ధసమయంలో ప్రజాఆలజడి కల్లోలాని త్పన్నించుటకు మాత్రమే.—యేర్పాటుచేయుటకు మద్రాసుగవర్నరుగారు తలంచెదరా?

జ.—మద్రాసు రాజధానిలో ప్రజాప్రభుత్వము అన్నివిషయాల్లోను కావాలి. అంతరంగిక కల్లోలాలు, అల్లరులు నాపుటకాను, దేశరక్షణ కన్నివిధాలా బాధ్యత కలిగిస్తుంది.

పార్టీ మీటింగులు

ప్ర.—మళ్లీ మద్రాసు కాంగ్రెసుశాసనసభ్యుల పార్టీ మీటింగు నేర్పాటుచేస్తారా? జ.—ప్రజాభిప్రాయమును స్వయంగా తెలుసుకున్న తరువాత శాసనసభ్యుల మీటింగు పిలవడమవసరమైతే పిలుస్తాను

ప్రశ్నలకు సమాధానాలు చాలక్లుప్తంగా వున్నాయి. విపులంగా చెప్పవలెనని మా విలేఖరి కోరగా, ఈ సమాధానాలు నా ఉద్దేశమును బాగా స్పష్టీకరించుచున్నవి ప్రశ్నలు సూటిగాను డొంకతిరుగుడు గానులేవు. కాబట్టి జవాబులుకూడా క్లుప్తంగా చెప్పాలి సాధ్యించదని రాజాజీ చెప్పారు

ఆంధ్రదేశంలో సంచారం

మీరు ఆంధ్రదేశంలో కూడా ప్రచారం చేస్తారా అని అడుగగా ఆంధ్రదేశం తప్పకుండా ఈ నెలాఖరులోగా బెజవాడవస్తాను

ఆంధ్రపత్రికా విలేఖరి ఇంటర్వ్యూ సరియైనది

శ్రీ రాజగోపాలాచారి ప్రకటన

చెన్నపురి, మే 13 —

శ్రీ సి. రాజగోపాలాచారిగారి క్రింది ప్రకటన గావించుచున్నారు —

ప్రస్తుత రాజకీయ పరిస్థితులకు సంబంధించి వాటిపరిష్కారమునకు నేనేమియో కొన్ని సూచనలు బెజవాడలో జరిగిన ఇంటర్వ్యూలో తెలిపినట్లు కొన్ని పత్రికలలో గురభిప్రాయము గలిగించు విధమున రిపోర్టు ప్రచురించబడినది అసలు జరిగిన సంగతి ఇది ఆంధ్ర పత్రికావిలేఖరి కొన్ని ప్రశ్నలు తయారుచేసి అతని కొరకే సమాధానములు నన్నడిగెను నేను వాటికి 'అవును' 'కాదు' అను విధమున మాత్రముగనే సమాధానమిచ్చితిని అది ఆవిధముగనేప్రచురింపబడునని తలంచితిని అటుల ప్రచురించబడినందు దురభిప్రాయమున కెందునూ తావులేదు కొన్ని పత్రికలలో ప్రచురించబడిన రిపోర్టు తప్పు అభిప్రాయమును కలిగించుచున్నది అంగు మూలమున అందు ప్రకటింపబడిన ఇంటర్వ్యూను ప్రజలు మరుగోరెదను.

సి. ఆర్. కు మహాత్ముని మందలింపు

రాజాజికి మొన్న వార్ధాలో దిగినప్పుడు గాంధిగారు ప్రజాభిప్రాయమునకు భిన్నంగాను, ప్రవాహమున కెదురీదుచున్నానని యీయా గట్టిగా మందలించిరట. రాజాజీ కేవభిప్రాయములందే ప్రజలకు విశ్వాసమున్నదని యీయా నెప్పిరట అంతట గాంధిగారు "రిటోవ నీ దే"నని తెగతెంపులు చేసికొన్నారని తెలియుచున్నది.

సాంబమూర్తిగారికి సి. ఆర్. లేఖ

శ్రీ రాజగోపాలాచారిగారు శ్రీ బుర్రసాంబమూర్తిగారికి బుధవారము మద్రాసులో వచ్చి కలుసుగోవలసినదిగా జాబువ్రాసి రనియూ, అందుకు తాము రాజాల నని వ్రాసినట్లునూ తెలియుచున్నది.

సి. ఆర్. తీర్మానము దేశమునకనర్థకము

బందరు పౌరసభాతీర్మానము

బందరు, మే 11 —

"పాకిస్థాన్ స్కీము దాని ఆశయములబట్టయైన జాతీయతకు, ప్రజాప్రభుత్వములకు విరుద్ధమనియు, హిందూ దేశస్థులందరియొక్క నిర్ణయము, గమ్యస్థానము అఖండహిందూస్థానమనియు, శ్రీమాన్ సి రాజగోపాలాచార్యులుగారు మహమ్మదీయులకు పాకిస్థాన్ నిచ్చుటకు ఒప్పుకొనుటకు హిందూ దేశప్రజ లందరికి సామాన్యముగా మద్రాస రాష్ట్రమునకు ముఖ్యముగను విరుద్ధముగా యున్నదని ఈ సభ వారు తీర్మానించుచున్నారు"

బందరు హిందూమహాసభవారి యాజమాన్యమున "అఖండహిందూస్థాన్" దినము జర్పుటకు ఏర్పరుపబడిన బహిరంగ సభలో పై తీర్మానము ఏకగ్రీవముగా ఆమోదించబడెన సభకు శ్రీపోతరాజు హనుమంతరావుపంతులుగారు అధ్యక్షత వహించిరి

ఈసభలో శ్రీయుతులు చిట్టా బాలకృష్ణశాస్త్రిగారు డబ్లియు, జి. గోఖులే మున్నగువారు ఉపన్యసించిరి. (స్వ వి.)

'రాజమహేంద్రవరములో పౌరసభ

రాజమహేంద్రవరము, మే 10 —

నిన్న సాయంకాలము శ్రద్ధానంద ఘట్టములో శ్రీ పాలకోడేటి సూర్యప్రకాశరావుగారి అధ్యక్షతక్రింద జరిగిన బహిరంగసభలో అఖిలభారత కాంగ్రెసు సంఘ సభ్యులగు శ్రీ ద్రోవ్విడి లింగరాజుగారు అలహాబాదు తీర్మానములనురించి ముచ్చటించిరి

శ్రీ రాజగోపాలాచారిగారి చర్యకు తమ విషాదమును తెల్పుచు మహాత్ము డొక్కడే నేటి విపరీత పరిస్థితులలో దేశమును రక్షింపగల డని శ్రీ లింగరాజుగారు నుడివిరి.

రాజకీయముల గురించి సి. ఆర్. ప్రసంగము

గోకలేహాలులో బహిరంగసభ

మద్రాసు, మే 13 —

శ్రీ సి రాజగోపాలాచారియార్ గారు రేపు 14 వ తేదీ సాయం 5-30 గం ఆర్మేనియను వీధియందలి గోకలేహాలులో జరుగు బహిరంగ సభయం దుపన్యసింతురు.

ఢిల్లీలో సంచలనము

సి. ఆర్. కు రాజప్రతినిధి తోడ్పడవలెనను సూచన

రాష్ట్రప్రభుత్వము లేర్పరుప మాజీప్రధానులనుఆహ్వానించవలెను

(మా ప్రత్యేక విలేఖరి)

ఢిల్లీ, మే 12 —

"కొద్దిరోజులనుంచి యిక్కడ రాజప్రతినిధి మంత్రివరములో అపూర్వమైన సంచలనము కనబడుతూవుంది. ఇక్కడి రాజకీయనాయకులు చాలా వూహలను చేస్తూవున్నారు ఇదివరకు ప్రభుత్వమునకు సంబంధించిన వార్తలతికతులను కనిపెడుతూ మాత్రమే వుండేవారు.

రాజప్రతినిధి కార్యసంఘసభ్యులైన భారతీయులలో కొందరు మిక్కిలి ముఖ్యులయిన వక రాజకీయ మెమోరాండమును రాజప్రతినిధికి అందజేశారు కాని లండనునుంచి వర్తమానము వచ్చేవరకూ రాజప్రతినిధి యేమీచెయ్యడని అందరూ అనుకొనుచున్నారు.

రాజగోపాలాచారిగారికి తోడ్పడుట

అలహాబాదులో భారత కాంగ్రెసుసంఘ సభలలో జరిగిన తీర్మానాలవల్ల ఢిల్లీలో కూడా పరిస్థితులు కొంతవరకూ మారాయి ఢిల్లీలోపలుకుబడిగల రాజకీయనాయకులు ముందుచురుకుగా పనిచేస్తున్నారు. వారు రాజప్రతినిధికి కొన్ని ముఖ్యమైన సూచనలు చేశారు" దొరతనమువారు యీ అనుకూలతను కూడా వదులుకోగూడదు. కాంగ్రెసువారు మళ్లీ మంత్రివర్గాలను యేర్పరచనందుకై భారత కాంగ్రెసు సంఘంవారంగీకరించేలాగు చేయుటకు సి. రాజగోపాలాచారిగారు మొదలైన కాంగ్రెసుప్రధానాయకులు కొంద రిప్పుడు గట్టిప్రయత్నము చేస్తున్నారు. దొరతనంవారిప్పుడీ నాయకులకు సర్వవిధములా తోడ్పడవలెను ఇప్పుడు కూడా రాజప్రతినిధిన్నీ, ఇండియామంత్రిన్నీ చేతిలో ముడుచుకొని కూర్చున్న యడల రాజగోపాలాచారిగారి పార్టీవారి ప్రయత్నము కొనసాగదు ఈపార్టీవారి ప్రయత్నమును ప్రభుత్వపక్షము వారందరూ కూడా చాలా ప్రశంసించారు ఇప్పుడు దొరతనమువారు వెంటనే చురుకుగా పనిచేసినయెడల దేశంలో వ్యవహారాలన్నీ సజావుగా జరుగుతాయి

కొన్నిసూచనలు

రాజప్రతినిధి కార్యసంఘములో అధికారులెకరూ సభ్యులుగా వుండగూడదు ఇండియా ప్రభుత్వసంఘములో అవసరమైన సవరణలు చేయబడునని దొరతనమువారు వాగ్దానము చెయ్యవలెను. రాజప్రతినిధి కార్యసంఘములో సభ్యులందరూ భారతీయులుగానే వుండవలెను. ఈ సంఘంవారు చేసిన నిర్ణయములకు అపూర్వపరిస్థితులు కలిగితేతప్ప రాజప్రతినిధి అంగీకరిస్తూనే వుండవలెను అటువంటి పరిస్థితులు కలిగితప్ప తాను తన ప్రత్యేకాధికారములను వుపయోగించ నని రాజప్రతినిధి వాగ్దానము చెయ్యవలెను

రాష్ట్రాల మాజీప్రధానులకు ఆహ్వానము

రాష్ట్రాలలో వెనకప్రధాన మంత్రులుగా వున్నవారు ప్రస్తుతపరిస్థితి ననుబట్టి అన్ని రాష్ట్రాలలోను మిశ్రమమంత్రివర్గముల నేర్పరచవలె నని రాజప్రతినిధివారిని కోరవలెను" అని యీ నాయకులు రాజప్రతినిధికి సూచించారని తెలిసింది

పనులు చాలా మందంగా జరుగుచున్నాయి దీనికి యుద్ధ పరిస్థితులు కూడా కొంతవరకు కారణమే అని చెప్పక తప్పదు భావిస్థితి మిక్కిలి సందిగ్ధంగానే వుంది ఏదేలాగు జరుగుతుందో యెవరూ కూడా నెప్పగలిగియుండలేదు.

నెహ్రూ జాన్సనుగార్ల సంభాషణలు

నెహ్రూ జాన్సనుగార్లు యిప్పుడు మళ్లీ యిక్కడ సంభాషించారు. గాని ఫలితమేమీ తేలలేదు. జాన్సనుగారు అమెరికావారి కన్నిసంగతులను రూజువెల్టుగారికి తెలిపేవరకు భారత రాజకీయులవిషయములో అమెరికావారు తమ పలుకుబడి నెంతవరకు వుపయోగిస్తారో చెప్పడానికి వీల్లేదు

సప్రూగారి రాక

సర్ తేజబూదాసు సప్రూగారు కూడా యిటీవల ఢిల్లీవచ్చారు యిక్కడ కొంతమంది స్నేహితులతో మాట్లాడారు సప్రూగారి కిప్పుడు చాలాఅధికమైన ఆశాభంగమూ నిరుత్సాహమూ కలిగాయి అందువల్ల మళ్లీ తమ పార్టీవారి సభిన త్వరలో జరుపవలసిన అవసరమేదీ తనకు కనబడడము లేదని సప్రూగారు స్నేహితులతో చెప్పారని తెలిసింది.

మదరాసు రేడియో

(14-5-1942)

మదరాసు స్టేషను

1 వ ప్రసారం. 211 మరియు 41-27 మీటర్లు) ఉదయం. 7-0 గం గ్రామఫోను రికార్డులు. 7-30 గం. తెలుగులో వార్తలు 7 40 గం. తమిళమున వార్తలు. 7-50 గం వర్తమాన విషయాలప్రసంగం, లేదా సంగీతం 8-0 గం ఆంగ్లమున వార్తలు. 8-10 గం శ్రీ శిష్టు సర్వశాస్త్రి (ఫిడేలు) 8-30 గం ముగింపు.

2 వ ప్రసారం మధ్యాహ్నం 1-0 గం శ్రీ యస్. ఆర్. వెంకటేశన్ (గాత్రం) 1-30 గం ఆంగ్లమున వార్తలు 1-35 గం ఏ. ఐ. ఆర్. విద్వాంసుడు (గోటువాద్యం) 2-0 గం. తమిళమున వార్తలు. 2-5 గం తెలుగులో వార్తలు 2-10 గం. శ్రీమతి కె. సి. సుశీలా (గాత్రం) 2-40 గం. గ్రామఫోను రికార్డులు. 3-0 గం ముగింపు

(211 మీటర్లు) సాయంకాలం 4-0 గం శ్రీమతి సుశీలా (గాత్రం) 4-30 గం వయోలిన్ సంగీతపు రికార్డులు 5-0 గం శ్రీ శిష్టు సర్వశాస్త్రి (ఫిడేలు) 5-45 గం గ్రామఫోను రికార్డులు 6-0 గం ఆంగ్లమున వార్తలు 6-10 గం బహులుదాడి 6 15 గం జంత్రసమ్మేళనం. 6-25 గం తెలుగులో వార్తలు. 6-35 గం. తమిళమున వార్తలు. 6-50 గం గ్రామఫోను రికార్డులు 7-0 గం శ్రీ సి యస్. శ్రీనివాసరావు (మురళి) 7-15 గం తమిళమున వార్తాలేఖ (బి బి సి ప్రసారం) 7-30 గం తెలుగులో ప్రపంచసమీక్ష. (శ్రీ తాపి ధర్మారావు) 7-45 గం. తిరుచినాపల్లిలోవలె 9-0 గం రామవనక్షిగూర్చి ఆంగ్లమున ప్రసంగం 9 15 గం స్థానికవార్తలు, ప్రకటనలు 9 20 గం. ఆంగ్లమున వార్తలు. 9-30 గం బి. బి. సి వార్తలు 9-45 గం. బి. బి సి ప్రసార శ్రవణం. 9-50 గం. యుద్ధవార్తా సమీక్ష. (బి బి. సి ప్రసారం) 10-0 గం ముగింపు 41 27 మీటర్లలో వలె 10-30 గం ముగింపు.

(41-27 మీటర్లు) సాయం 4-0 గం నుండి 5-45 గం. వరకు 211 మీటర్లలోవలె 5-45 గం. మళయాళంలో వార్తలు 5-52 గం. కన్నడమున వార్తలు 6-0 గం నుండి 6-35 గం. వరకు 211 మీటర్లలోవలె 6 35 గం గ్రామఫోను రికార్డులు 6-45 గం గ్రామీయులకై ప్రసారం (తెలుగు) విజయగీతం, యుద్ధనిఘంటువు విమానఘ్న శకటములగూర్చి ప్రసంగం, వర్తమానవిషయాప్రసంగం మార్కెటు గరలు. 7-10 గం నుండి 9-30 గం. వరకు 211 మీటర్లలోవలె 9 30 గం శ్రీ సి యస్. శ్రీనివాసరావు (మురళి) 10-0 గం. గ్రామఫోను రికార్డులు 10-30 గం. ముగింపు

* * *

తిరుచినాపల్లి స్టేషను

1-వ ప్రసారం. (396 మీటర్లు) ఉదయం 7-30 గం సంగీతం. 7-40 గం. తమిళమున వార్తలు. 7 50 గం. గ్రామఫోను రికార్డులు 8-0 గం. ఆంగ్లమున వార్తలు. 8-10 గం గ్రామఫోను రికార్డులు. 8-30 గం శ్రీ ఎస్ కే సి (మురళి) 9-0 గం. ముగింపు.

2 వ ప్రసారము మధ్యా 1-0 గం గ్రామఫోను రికార్డులు. 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం. శ్రీ యస్. కే. సి (మురళి) 2-0 గం. తమిళమున వార్తలు 2 5 గం. వేసంగిపాఠశాల. 2-30 ముగింపు

3-వ ప్రసారం. సాయం. 5 0 గం శ్రీ కే. యస్ విశ్వనాథశాస్త్రి (గాత్రం) 5 45 గం. సంగీతపాఠం. 6-0 గం ఆంగ్లమున వార్తలు 6-15 గం గ్రామీయులకై ప్రసారం. 6-35 గం. తమిళమున వార్తలు 6 45 గం గ్రామఫోను రికార్డులు. 7-0 గం శ్రీ కే యస్. విశ్వనాథశాస్త్రి (గాత్రం) 7 30 గం వాగ్గాగమిర్మ (శ్రీ సి. పి కుమారస్వామిచే తమిళమున ప్రసంగం.) 7-45 గం శ్రీ యస్. వి. సుబ్బయ్యభాగవతరు (గాత్రం) శ్రీ పాలఘాటు సి ఆర్ మణి అయ్యరు (ఫిడేలు), శ్రీ టి. మీనాక్షి సుందరం (మృదంగం), శ్రీ టి ఆర్ హరిహరశర్మ (మోర్సింగు) 9-20 గం. ఆంగ్లమునవార్తలు 9-30 గం. బి. బి. సి. వార్తలు. 9-45 గం. బి బి. సి. ప్రసార శ్రవణం. 9-50 గం. యుద్ధవార్తలవిమర్శ. (బి బి. సి. ప్రసారం) 10-0 గం. ముగింపు

మదరాసుగవర్నరు యుద్ధనిధి

మదరాసు, మే 11 —

మదరాసుగవర్నరు యుద్ధనిధి యీరోజువరకు అందిన చందాల మొత్తం రూ 20329477-14-2. నేటి వరూస్లు రూ 11797-10-2.

బొంబాయి మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, మే 12 —

స్టాక్ ఎక్స్ఛేంజిలో మందంగానుండెను టెక్సు టైల్సుమాత్రం నిలుకడతో కొద్దిగా హెచ్చెను నగదు శాఖయందు బేరంవల్ల ధరలు చాలావరకు స్థిరంగా నుండెను సెక్యూరిటీల వెలల ధోరణి స్థిరంగానుంటు అభివృద్ధి గాంచెను.

గవర్నమెంటు సెక్యూరిటీలు

2½% 1948/52 94/4, 3% 1949-52 95-10-0 3% 1951/54 95/4, 3% 1963-65 93-8-0 3½% పడ్డీ ప్రభుత్వ పత్రములు 91/-, 3½% ఋణము 1947/50 100/4, 4% 1943 101/14 4% ఋణపత్రం 460-70 104/8, 4½% 1955-60 108/8, 5% 1945-55 106/10, 3% 1946 100-2-0.

మిల్లుల వాటాలు

అహమ్మదాబాదు అడ్వాన్సు 310/-, బొంబాయి కలంకారి 1050/-, సెంట్రల్ ఇండియా 323/- సెంచరీ 362/-, కొలాబా 160/-, గోకాక్ 247/-, ఇండియన్ స్పిన్నింగ్ 137/8, కోహినూర్ 423/8 మోనిక్సు 325, పోలాపూరు 5610/-, సంప్లెక్సు 168/-, స్వదేశీ 392/0, విష్ణుమిల్లు పూణె 1600/-,

మిశ్రమములు

ఆల్ కాక్ 420/-, బిలాపూర్ షుగర్ 232/- బొంబాయి, బర్మా 215/- బొంబాయి బర్మా (కొత్తది) 70/- బొంబాయి స్టీం 325, బొంబాయి టెలిఫోన్ బొంబాయిట్రామ్ 128/-, బొంబాయిబర్మా పెట్రోల్ 1-4-0, సింధియా స్టీం 18/2, కోరాజ్ పూరు 31-0-0, ఆంధ్రవల్లి 1462/8 తాతా పవర్ 1345/-, తాతా హైడ్రో 168/8, తాతా స్టీల్ (డిఫర్డు) 1295/- తాతా (ఆర్డినరి) 247/8, ప్రిమియర్ కనస్ట్రక్షన్ 108/8, ఇండియన్ బిరన్ అండ్ స్టీల్ 22/11, బర్మా కార్పొరేషన్ 1-11 0 ఇండియన్ కాపర్ 1-12-0 ఎలెక్ట్రిక్ లక్ష్మీరు 13/8, బొంబాయిసుబర్బన్ 160/-

సిమెంటు

అసోసియేటెడ్ సిమెంటు కంపెనీ 159/8 న్యూ ఇండియా ఇన్షురెన్సు 43-8-0 తాతా స్టీల్ 1-వ ఋణము 190/-
,, 2-వ ఋణము 116/-

బ్యాంకులు

సెంట్రల్ బ్యాంకి 42/-, ఇంపీరియల్ బ్యాంకి చెల్లించినది 1500/- సగము చెల్లించినది 355/- బ్యాంకు ఆఫ్ ఇండియా 136-0, రిజర్వు బ్యాంకు 98/4.

బొంబాయి ప్రత్తిధరలు

బొంబాయి, మే 12,—

బొంబాయి ప్రత్తిమార్కెటులో ముగింపు వేళకు ధరలీ క్రిందివిధముగా ఉన్నవి:—

		ధర. అ. పై
బ్రోచ్	(ఏప్రిల్-మే 1942)	167-4-0
,,	జూలై-ఆగస్టు	179-12-0
బ్రూచ్	(మే-1942)	152-8-0
,,	(జూలై)	163-4-0
బెంగాల్	(మే-1942)	127-4-0
,,	,, జూలై	135-0-0
బ్రోచ్	ఏప్రిల్-మే అత్యధికధర	167-9-0
,,	జూలై-ఆగస్టు ,,	180-0-0
,,	అత్యల్పధర ఏప్రిల్-మే	166-0-0
,,	,, జూలై-ఆగస్టు	174-0-0

దూదిధర నిలుకడతో ప్రారంభమై కొద్దిగా తగ్గి, పిదప పెరగడంవల్ల కొంత పెరిగి ముగింపు వేళకు స్థిరంగా నుండెను ఒకప్యుడు చనిపోవుటవల్ల మార్కెటు ముందుగా మూయబడెను.

కొలంబో రబ్బరు

కొలంబో, మే 12,—

నేడు రబ్బరువెల చాప 71 సెంట్లు.
క్రేప్ 72¼ ,,

నిన్నటిముగింపువెలలు అవే

సింహళపు పంటలు

కొబ్బెరనూనె (యఫ్ ఓ. బి. టన్ను 1-కి) రూ. 540/00 (నామకం) (అ. ప్రె)

లండను మార్కెట్టు

(యూ. ప్రె. కేబిల్)

లండను, మే 12 —

స్టాక్ ఎక్స్ఛేంజిలో యీవారం వ్యాపారం తి మందంగానుండెను. కొన్ని వాటాలు స్వ తేతిమి వాటాలవెలలు చాలా తగ్గుముఖముగా నుండెను. గిల్టు ఎడ్జీలుకూడా మందంగా నుండెను రైలుపట్టాలు తక్కువలో నిలుకడతో నుండెను. అర్జంటైను రైలుపట్టాలకు మళ్లీ గిరాకియుండెను ఇండియన్ యిష్యూకు, కొంత గిరాకియుండెను. కాఫర్సు మందంగా నుండెను. వజ్రాలు నిలుకడతో నుండెను.

విదేశధరలు

(రూటరు ప్రత్యేకసర్వీస్)

లండను వెండి బంగారు

లండను, మే 12,—

	కడపటి ధర	నేటిధర
వెండి మోజరు	23-1/2	23-1/2
వెండి బార్	23-1/2	23-1/2
న్యూయార్కు బంగారు బా.	8-8-0	8-8-0

లండను స్టాక్ మారకము

లండను, మే 12,—

	కడపటిధర	నేటిధర
కామాంవత్రములు	3½% బా	63/- 63/-
కన్సోల్స్	2½%	82-7/8 82-13/16
స్వర్ణములోను	3½	106-3/4 106-3/4
యుద్ధపత్రములు	3½	104-3/4 104-11/16
కామంలోన్	4%	114-1/2 114-5/8
ట్రేజరీబాండ్లు	4%	113-7/8 113-7/8
డర్బన్ బ్యాంకు	ఎ. & సి.	5-11/16 6/-
డచ్చరను బ్యాంకు	బా	3-7/8 3-7/8
హాంగ్ కాంగ్ షాంగ్ బ్యాంకు		50/- 51/-
నేషనల్ బ్యాంకు ఆఫ్ ఇండియా		21½ 21½

లండను మారకము

లండను, మే 12:—

	కడపటిధర	నేటిధర
బంగారు మోద		
లండను-న్యూయార్కు	4.02-1/2	4.02-1/2
,,	4.08½	4.08½
,, మాడ్రిడ్	40.5	40.5
,, మాంట్రియల్	4.43/4.47	4.43/4.47
,, బెర్లిన్	17.3/17.4	17.3/17.4
,, బొంబాయి(కొ)	1/5-31/32	1/5-31/32
,, బొంబాయి (వి)	1/6-1/32	1/6-1/32

న్యూయార్కు దూది

న్యూయార్కు, మే 12:—

	సోమవారము క్లోజింగు	మంగళవారము క్లోజింగు
మే	1942 19.28/19.28	19.17/19.17
జూలై	19.53/19.54	19.45/19.45
క్టోబరు	19.83/19.83	19.72/19.73
డిసెంబరు	19.95/19.95	19.83/19.83
జనవరి	19.99/19.99	19.87/19.87
మార్చి	20.00/20.00	19.99/19.99
మధ్యరకము మోజరు	21.07	21.00

July (Highest) 19.54 at 10.09
,, (Lowest) 19.45 at 10.52

న్యూయార్కు మారకం

న్యూయార్కు, మే 12,—

	కడపటి ముగింపు	నేటిముగింపు
లండను మీద	4.03¾	4.03¾

కలకత్తా మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

కలకత్తా, మే 12,—

మార్కెటులో ధరలు చాలావరకు నిలుకడతోనుండెను వ్యాపారంమాత్రం కొంతవరకు మితంగానే జరగెను. గవర్నమెంటు సెక్యూరిటీలు స్థిరంగా నుండెను.

బొంబాయి పంటలు

బొంబాయి, మే 12:—

గోధుమలు	(మే)	రూ	8-2 0
ఆవిసెగింజలు	(మే)	రూ	9-1-3
నేరుసెనగలు	(మే)	రూ	47-13-0

(అ. ప్రె)